VISALAANDHRA VIJAYAWADA Phone No. 376

4 పేజీలు 6 పైసలు రిజిస్టర్డ్ నెం.193

ఆదివారం సంచికలో

* ఆంధ్ర ప్రదేశ్ ప్రత్యేక సంచిక
* సోవియట్‌లో భారతీయ మహనీయులు
* కేరళలో నిఘా చిత్రయాలు
* సుందరమైన సంఘ నిర్మాణానికి సూచనలు
* అమెరికా లక్ష్య మాంద్యం
* మూడవ స్పుత్నిక్
* నిన్నటి లోకం — మొదలైనవి.

విశాలాంధ్ర

సంపుటి 7 * విజయవాడ శనివారం జ్యేష్ఠం 17-1880 [జూన్ 7-1958] * సంచిక 77

మాంటిసోరీ శిశు విద్యాలయము,
విజయవాడ
పునఃప్రారంభం: 16-6-58
1 నుండి 5 వరకు గల ప్రాథమిక తరగతులు జూన్ 14 వ తేదీన జరుగును. 13 వ తేదీ లోగా అడ్మిషన్ ఫారము పూర్తిచేసి యివ్వవలెను. ఫారములు స్కూలులో దొరుకును. ఆఫీసు టైము 9 నుండి 11 వరకు మరల 2 నుండి 7 వరకు తెరచియుండును. శ్రీ గల్లా జగన్నాథరావు మున్సిపల్ చైర్మన్ గారు పాల్గొనుదురు.
ఎ. రోజేశ్వరమ్మ, ప్రిన్సిపాల్.

లంకలో పదిమంది ఫెడరల్ పార్టీ సభ్యుల నిర్బంధం

తమిళభాషకు సముచితస్థానం ఇవ్వగలమని ప్రధాని బండారనాయకె హామీ

ఉత్తర ప్రదేశ్‌లో కరువు కాటకాలు

చెరువులు, బావులు ఎండి ప్రజల యిక్కట్లు

అల్వాబాద్, జూన్ 6

బందా జిల్లాలో 6 లక్షలకు పైచిలుకు ప్రజలు ఆహారం, నీటికొరత వల్ల యమయాతనలు అనుభవిస్తున్నారని ఇక్కడకు జేరిన వార్తలనుబట్టి తెలుస్తోంది.

మొత్తం బందాజిల్లా అంతటా ఆహారం, నీటికొరత ఏర్పడిందని, అందులోను ఖ్వాసీ, మౌ తాలూకా ప్రాంతాలు ఎక్కువగా కరువుపాలయ్యాయని తెలుస్తున్నది.

బందాజిల్లాలో అనేకప్రాంతాల్లో చెరువులు, బావులు పూర్తిగా ఎండిపోవడంవల్ల ప్రజలు చెప్పరాని బాధలకు గురి అవుతున్నారు.

కరువుపాలబడ్డ ప్రాంతాల్లో ఆహార నీటికొరత తీర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్నది. అలాగే రైతులకు తక్కావీ రుణాల్ని కూడ ప్రభుత్వం మంజూరుచేస్తున్నది.

దేశపరిస్థితులపై పార్లమెంటు జనాంతిక సమావేశంలో చర్చ

కొలంబో, జూన్ 6

లంకలో తమిళ భాషావాదులను పురికొల్పుతున్న ఫెడరల్ పార్టీ సభ్యులు నదిమందిని నిన్నరాత్రినుంచి గృహ నిర్బంధంలో వుంచారు.

నిషిద్ధపార్టీకి చెందిన ఏర్పాట్లు చేస్తున్నారు. తొలుత వీరు లంకా చిహ్నమైన "శ్రీ"పై దాడి ప్రారంభించారు. ఆ అక్షరం ఎక్కడ కాన వచ్చినా చెరపడం మొదలెట్టారు. దానితో ఉద్రేకాలు పెరిగి అది తమిళ సింహళ కొట్లాటలుగా పరిణమించింది.

పార్లమెంటులో చర్చ

నిన్న పార్లమెంటు లంక భాషా కలహాల పరిశీలనకు జనాంతిక సమావేశం జరిపింది. ఆ సమావేశంలో వచ్చిన వాయిదా తీర్మానంపై ప్రధాని బండారనాయకే ప్రసంగిస్తూ ఫెడరల్ పార్టీ వారిపైఖరిని తీవ్రంగా విమర్శించారు.

నిన్నటి సమావేశ వివరాలను అధికారికంగా నేటి ప్రకటించారు. ఆ ప్రకటన ప్రకారం శ్రీ బండారనాయకే ఇలా ప్రసంగించారు.

ఫెడరల్ పార్టీనాయకుడు శ్రీ సెల్వనాయకం దురదృష్ట వశాత్తు అహింస, శాసనోల్లంఘనంలాంటి పదాలను వాడుతూ ఆత్మవంచన చేసుకొంటున్నారు. వారు రెచ్చగొట్టిన ప్రజలను ఎలా అదుపులోకి తేవాలో వారికే తెలియదు.

ఫెడరల్ పార్టీ నాయకులు చేసే ప్రసంగాలు ప్రజలను చాలా రెచ్చగొడుతున్నాయి. శాంతి అహింస అనే మాటల ముసుగులో వారు ప్రభుత్వాన్ని వ్యతిరేకించే ఒక ఉద్యమాన్ని నడిపిస్తున్నారు.

ఇలాంటి పరిస్థితిని ప్రభుత్వం చూస్తూ ఊరుకోనజాలదు.

ఉభయపక్షాలవారు కొన్ని అత్యాచారాలు జరిపారు. కాగా సింహళ ప్రజల్లో అధికసంఖ్యాకులలోమాత్రం విద్వేషంలేదు.

ప్రస్తుత కల్లోలాలవల్ల దేశ ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటోంది. మత కలహాలతోపాటు సమ్మెలుకూడా తలెత్తాయి. వీటన్నిటిమూలంగా అభ్యుదయ నిరోధకులకు అవకాశం లభించింది.

ఇరుపక్షాల వారిలో మూఢ ఉద్రిక్తత తగ్గాలి. అదీకాక తమ కోర్కెలు నూటికి నూరు పాళ్ళు ఈడేరడం కష్టం అని ఇరుపక్షాల వారు గుర్తించాలి. తమిళానికి సముచితస్థానం ఇస్తే తమిళులకు సంతృప్తి కలుగుతుంది. ఈ హామీని నే నిదివరకే ఇచ్చానుఅని ఆయన చెప్పారు.

జనాంతిక సమావేశం ప్రారంభమైనప్పటినుంచీ ఇది రెండవ వాయిదా తీర్మానం.

మొదటిది అవాంతర పరిస్థితిమీద వచ్చింది. దీనిపై సభవారు చర్చ జరిపారు. తర్వాత ఫెడరల్ పార్టీ మీద, "జాతీయ విముక్తి పెరుమున" మీదగల నిషేధాన్ని తొలగించాలని మరొక వాయిదా తీర్మానం ఉంది. దీన్ని ప్రభుత్వం తిరస్కరించింది. ఈ రెండు సందర్భాలలోనుకూడా ప్రధాని శ్రీ బండారనాయకే ప్రసంగించారు.

భారత సరిహద్దును కాపలా కాస్తున్న పోలీసులకు పైనుండి అవసరమైతే సహాయంగా వెళతారని రక్షణమంత్రి శ్రీ కృష్ణమీనన్ ప్రకటించారు.

కార్మిక సంఘాలకు ప్రభుత్వ లాయరు

కేరళ ప్రభుత్వం ఏర్పాటు

తిరువనంతపురం, జూన్ 5

కార్మిక సంఘాల అభియోగాలను పారిశ్రామిక న్యాయస్థానాల ముందు వాదించడంకోసం కేరళ ప్రభుత్వం ఒక గవర్నమెంటు ప్లీడరును నియమించింది.

కార్మికచట్టాల ప్రకారం వచ్చిన అభియోగాలపై స్థానిక ప్రభుత్వ ప్లీడర్లకు ఈయన సలహా ఇస్తూ వుంటారు.

బర్తరఫ్ అయిన కార్మికులకు వారి కేసు ట్రిబ్యునల్ ముందు తేలేవరకు ఆర్థిక సహాయం చేయడం కోసం ప్రభుత్వం ఇంతకుముందే ఒక నిధిని నెలకొల్పింది.

కార్మికులు వారి న్యాయమైన హక్కులను సాధించుకొనవలిగేందుకు ప్రభుత్వం ఇప్పుడీ ప్లీడరును ఏర్పాటు చేసింది.

దేశవ్యవస్థకన్నా ప్రజల శ్రమశీలం ప్రధానం

పంచవర్ష ప్రణాళిక విజయాలపై ప్రధాని నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, జూన్ 5

భారతదేశంలో కాని, మరొక దేశంలో కాని అన్నింటినీ నిర్ణయించగలిగింది ఆ దేశ ప్రజల గుణమొక్కటేనని ప్రధాని నెహ్రూ నిన్న ఇక్కడ పత్రికా గోష్ఠిలో ప్రసంగిస్తూ చెప్పారు.

తగు శిక్షణగల ప్రజల శ్రమవల్లనే సత్ఫలితాలూనగూరుతాయి. అంతేకాని ఆయాదేశాలలోగల ప్రభుత్వ వ్యవస్థలవల్ల పెద్దగా జరిగేదేమీలేదని కూడా శ్రీ నెహ్రూ చెప్పారు.

మన కిప్పుడెన్నో ఇబ్బందులున్నాయి. అయినప్పటికీ కొన్ని పరిమితులు పెట్టుకొనో, కొన్ని నిర్బంధాలు విధించుకొనో ద్వితీయ ప్రణాళికను మాత్రం పూర్తిచేసి తీరుతాం అని ఆయన అన్నారు.

ఆయనింకా ఇలా అన్నారు:

ప్రణాళికా రచన అనేది నిరంతరం సాగుతూనే వుంటుంది. అందుకని మనం నిశ్చింతంగా వుండరాదు. నిరంతరం స్వాసన్నద్ధంగా వుండాలి.

ఇక ఏదైనా చింత వుందంటే అది అంతర్జాతీయ రంగంలో నెలకొంటే విజ్ఞానానికి పదునుపెట్టే దుర్గతివల్ల ఏర్పడుతుంది. అంటే అణ్వాయుధాలు వగైరాలను చూసి చింత కలుగుతుంది దీన్ని చూసినప్పుడల్లా భయం కలుగుతుంది. ప్రభుత్వాలలో దురుద్దేశాలు లున్నాయని కాదు. అధికారం ఎన్నడైనా పొరపాటున ఒక వ్యక్తిచేతికి పోవచ్చును. ఆ వ్యక్తికి మతి చలించవచ్చును. అందుకని భయం కలుగుతున్నది.

ఈ కొత్తశక్తులను అదుపులో పెడుతూ త్వరలోనే అంతర్జాతీయ ఒప్పందాలను తుదుర్చుకొనలేక పోతే ఇంకా కొన్నేళ్ళు పోయాక అణుశక్తులను అదుపులో పెట్టడమే దుస్సాధ్యమౌతుంది.

అందుకని ఇక్కడకాని, మరొకచోటకాని ఆ దేశాల ప్రజల గుణం ప్రధాన సమస్య అవుతుంది.

ఆ సద్గుణం మనలోవుంటే తక్కినదంతా దానంతటఅదే అనుకుంటుంది ఆ గుణం కొరవడితే మిగతావి ఎన్ని

(మిగతా 4 వ పేజీలో)

భారత-పాక్ సరిహద్దు సమస్య

నెహ్రూ ప్రతిపాదనకు పాక్ విదేశాంగమంత్రి సమ్మతి

కరాచీ, జూన్ 5

పాక్-భారత దేశాలమధ్య సరిహద్దును నిర్ణయించేందుకు తగిన స్థాయిలో ఉభయ పక్షాల సమావేశం జరగాలని ప్రధాని నెహ్రూ చేసిన ప్రతిపాదనకు తాము స్వాగతమిస్తున్నామని పాక్ విదేశాంగమంత్రి యస్. ఎం. జేగ్ నేడిక్కడ ప్రకటన చేశారు.

ఈ సమస్యను పరస్పర సంప్రతింపుల ద్వారా పరిష్కరించేందుకు గతంలో జరిగిన ప్రయత్నాలకు భారతదేశంవారే భగ్నపరుస్తూ వచ్చారని ఆయన ఈ ప్రకటనలో ఆరోపించారు.

మేయర్ల మహాసభ ప్రారంభం

హైదరాబాదు, జూన్ 6

నేడిక్కడ భారతమేయర్ల మహాసభను ఆంధ్రరాష్ట్రపు శ్రీ ఛీమసేన సచార్ ప్రారంభించారు. మహాసభ ఇక్కడ జాన్సీహాలులో ప్రారంభమైంది. (వి. వి.)

లెబనాన్ పరిస్థితులు

కొత్త అధ్యక్షుని ఎన్నుకొనే సన్నాహం

ప్రతిపక్షాలకు ఒక విజయం

బీరూట్, జూన్ 5

ప్రస్తుతం లెబనాన్ అధ్యక్షుడుగా ఉన్న కామిలి చామూన్ స్థానంలో కొత్త అధ్యక్షుని ఎన్నుకోడానికి జూలై 24 వ తేదీని పార్లమెంటు ప్రత్యేక సమావేశం జరిపేందుకు పార్లమెంటు స్పీకర్ నిశ్చయించారు. ఈ సమావేశానికి హాజరు కావలసిందిగా పార్లమెంటు సభ్యులందరికీ లాంఛనాలు పంపారు.

లెబనాన్ రాజ్యాంగ చట్టం ప్రకారం ఏ ఒక్కవ్యక్తీ రెండుసార్లు అధ్యక్ష స్థానాన్ని అలంకరించకూడదు. పశ్చిమ రాజ్యాల పక్షపాతి అయిన ప్రస్తుత అధ్యక్షుడు చామూన్, రెండోసారికూడా అధ్యక్ష స్థానంలో ఉండవలసి, అందుకు అనుగుణంగా రాజ్యాంగ చట్టాన్ని సవరించ బోయాడు. దీనికి నిరసనగా ప్రదర్శనలు జరిగాయి. వాటిని అణచడానికి పోలీసులను, సైనిక దళాలను చామూన్ వినియోగించడంతో, ఆ నిరసనోద్యమం లెబనాన్ లో ఇప్పుడు సాగుతూన్న విప్లవోద్యమంగా పరిణమించింది.

ఏదో ఒకవిధంగా రాజీ కుదర్చడానికి జరిగిన ప్రయత్నాలన్నీ విఫలమయాయి. కామిలిచామూన్ అధ్యక్ష స్థానంనుండి తొలగిపోవటంతోనే విప్లవ ప్రతిపక్షాలు గట్టిపట్టు బట్టాయి. అమెరికావారు సహాయంగా పంపిన టాంకులు, విమానాలను ఉపయోగించి నప్పటికీ ఈ పోరాటాన్ని చామూన్ అణచజాలక పోయాడు.

చివరకిప్పుడు ప్రతిపక్షాల డిమాండుకు తలఒగ్గక తప్పడంలేదు.

రాజధాని బీరుట్ లో నిన్న రెండుపక్షాల విప్లవకారులకూ ప్రభుత్వ సేనలకూ నడుమ సమరం సాగింది. ప్రస్తుత సంక్షోభం ఏర్పడిన తరువాత బీరుట్‌లో ఇంతవరకు ఇంత తీవ్ర పోరాటాలు జరగడం ఇదే తొలిసారి. ప్రభుత్వ సేనలు భారీ ఫిరంగులను కూడా రంగంలోకి తెచ్చాయి. ఉభయపక్షాల వాలంటీరు చనిపోయారు.

అమెరికాతో పెద్ద వర్తక ఒడంబడిక

చేసుకోడానికి రష్యా సిద్ధమని ఐక్కి కృశ్చేవ్ లేఖ

మాస్కో, జూన్ 5

అమెరికాతో ఒక పెద్ద వర్తక ఒడంబడికను కొత్తగా చేసుకోడానికి సోవియట్ సిద్ధంగా ఉన్నదని ప్రధాని కృశ్చేవ్ అమెరికా అధ్యక్షుడు ఐసెన్ హోవర్‌కి జాబు రాశారు. ఈ జాబును 'టాస్' వార్తాసంస్థ నేడు ప్రచురించింది.

వాషింగ్టన్‌లో సోవియట్ రాయబారి మెన్షికోవ్ ఈజాబును అమెరికా విదేశాంగ శాఖకు మంగళవారం వాడు అందజేశారు.

పరిపూర్ణ ఒడంబడిక కుదిరినట్లయితే కొద్దిసంవత్సరాల కాలంలోనే కొన్నివందల కోట్ల డాలర్లు విలువ చేసే యంత్రాలనూ, ఇతర సరకులనూ అమెరికానుండి సోవియట్ కొనగలదని కృశ్చేవ్ తన లేఖలో రాశారు.

సోవియట్‌లో జీవితావసర సరకుల ఉత్పత్తిని మునుపటికన్నా ఇంకా ఎక్కువచేయడానికి ప్రభుత్వం కొత్త పథకాలను తయారుచేసిందనీ, వీటిని త్వరితత్వరగా కొనసాగించే దృష్టితో సోవియట్ అమెరికా నుండి పెద్ద యెత్తున యంత్రాలు మొదలయిన వాటిని కొనగలదనీ కృశ్చేవ్ పేర్కొంటారు.

అమెరికానుండి తాను కొనే సరకుల ధరకింద కొనాలంటే సోవియటు అమెరికాకు ఆసక్తికల ఆధునిక యంత్రపాకుగ్రనీ, సరకులనూ, ముఖ్యంగా మాంగనీస్, మాండి క్రోమియమ్, ఇనుముతోకూడిన లోహాలు, ప్లాటినమ్, పిల్లాడియమ్ మొదలయిన వాటిని సప్లయి చేయగలదని కూడా కృశ్చేవ్ తెలిపారు.

ఇలాంటి ఒడంబడిక జరుగుతే మొదటి కొద్ది సంవత్సరాల్లో, అమెరికాకు తాను ఎగుమతి చేసే సరకుల కన్న ఎక్కువగా అమెరికానుండి దిగుమతి చేసుకోడానికికూడా తాము సిద్ధమేనని కృశ్చేవ్ తెలిపారు.

కృత్రిమ సరకులను (కృత్రిమ రబ్బరు, నూలు వగైరా) తయారు చేయడంలో అమెరికాతో సహకరించేందుకు సోవియట్ సిద్ధపడుతున్నారు.

ఉభయ దేశాలు తమ తమ నిపుణులను మార్పిడి చేసుకోవడంవల్ల యిది సాధ్యపడుతుందన్నారు.

కొన్ని కొన్ని ఫ్యాక్టరీలకు మొత్తంగా కావలసిన పెద్ద పెద్ద యంత్రాలను కొనడానికీ, అమెరికా నుండి లైసెన్సు తీసుకొనికొన్ని అమెరికన్ సరకులను తయారుచేయడానికీ, సోవియట్ సిద్ధంగా ఉన్నదని కృశ్చేవ్ తన లేఖలో రాశారు.

చిత్రమైన విషయం

ఈ లేఖలో ఒక చిత్రమైనవిషయముంది.

ఆయుధాల తయారీకి ఉపయోగపడగలవన్న సాకుతో సోవియట్‌కు, తదితర కమ్యూనిస్టు దేశాలకు ఎగుమతి చేయకూడదుఅని పశ్చిమదేశాలు తయారుచేసిన సరకుల జాబితాలో మాంగనీస్, క్రోమియమ్ మొదలయిన సరకుల పేర్లు కూడా ఉన్నాయి. ఈ నిషేధం అమెరికా ఒత్తిడి వల్లనే అమలు జరుగుతూన్న విషయం పాఠకులకు విదితమే. ఇప్పుడు కావాలంటే ఈ సరకులనే అమెరికాకు ఎగుమతి చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని కృశ్చేవ్ తెలిపారు.

డల్లెస్ సంకుచిత దృష్టి

ఆస్ట్రియా ప్రధాని విమర్శ

వియన్నా, జూన్ 4

ఆయుధాలను తయారుచేయడానికి ఉపయోగపడే సరకులను సోవియటు మొదలయిన కమ్యూనిస్టు దేశాలకు ఎగుమతి చేయకూడదని పట్టుబట్టడంలో అమెరికా విదేశాంగ మంత్రి డల్లెస్ చాల సంకుచిత బుద్ధితో వ్యవహరిస్తున్నారని ఆస్ట్రియా ప్రధాని జూలియస్ రాబ్ నేడొక పత్రికా గోష్ఠిలో విమర్శించారు.

"ప్రపంచంలో అమెరికా ఆధిపత్యం నానాటికి పెరగడానికిదొక కారణమ"నికూడా ఆయనఅన్నారు.

అమెరికా ప్రభుత్వ అతిథిగా అమెరికాలో పర్యటించి రాబ్ ఇటీవారమే తిరిగి వచ్చారు.

శిఖరాగ్ర సమావేశం తప్పకుండా జరుగుతుందని అమెరికా ప్రభుత్వవర్గాలు అనుకుంటున్నాయని ఆయన అన్నారు.

ఆస్ట్రియా రాజధాని అయిన వియన్నాలో శిఖరాగ్ర సమావేశం జరగాలనేది తన అభిరుచియని సోవియట్ ప్రభుత్వం అధికార రీత్యా తనకు తెలిపిందని కూడా రాబ్ అన్నారు.

జూలైలో సోవియట్‌కువచ్చి బసచేయవలసిందిగా సోవియట్ ప్రభుత్వం పంపిన ఆహ్వానాన్ని తాను స్వీకరిస్తున్నానని రాబ్ తెలిపారు.

బంజరుసాగుదార్లపై పెనాల్టీ

రద్దుచేస్తూ తగువుత్తర్వులు చేస్తామని రెవెన్యూమంత్రి హామీ

హైద్రాబాదు, జూన్ 6

ఐదు రాయి' చెరువు లోతట్టు నూములు సాగుచేసుకొంటున్న పేదల పట్టాల విషయమై వ్యవహారం జరుగుతూవున్న పక్షంలో అట్టివారి పంచి పెనాల్టీలు వసూలు చేయరాదని జిల్లాకలెక్టర్లకు ఉత్తర్వు జారీ చేస్తున్నట్లు రెవెన్యూ మంత్రి కోటా వెంకటరావుగారు నేడు కమ్యూనిస్టు నాయకులతో చెప్పారు.

ఆంధ్ర శాసనసభ ప్రతిపక్ష ఉపనాయకుడు శ్రీ రావి నారాయణరెడ్డి, శాసనసభ్యులు శ్రీ బద్దం ఎల్లారెడ్డి, ఎ. హెచ్. రాజేశ్వరరావుగార్లు నేడు కోటా వెంకటరావుగారిని కలుసుకొని తెలంగాణాలో ముఖ్యంగా కరీంనగరుజిల్లాలో బంజరాయి, చెరువు లోతట్టు భూములను సేద్యం చేసుకొంటున్న పేదలపైన శిస్తుకు అయిదు రెట్లు పదిరెట్లు పెనాల్టీలు వేస్తున్నారని చెప్పారు.

దానిపై కోటా వెంకటరావుగారు (మాట్లాడుతూ ఆ సమస్యను అసిస్తూ) పరిష్కారంపుతామని హామీఇచ్చారు.

అయితే కొందరు అంతకుమైగా సాగుచేసుకొంటున్నవారిపై విధించే పెనాల్టీలు శిస్తుకు రెండు రెట్లకన్నా ఎక్కువ వుండరాదనికూడా పరిష్కారం పంపుతానని చెప్పారు. (వి. వి.)

సోకర్నో జన్మదినం

రాష్ట్రపతి - ప్రధానుల సందేశం

న్యూఢిల్లీ, జూన్ 6

ఇండోనేషియా అధ్యక్షుడు సోకర్నో జన్మదినోత్సవం సందర్భంలో నేడు రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్, ప్రధాని నెహ్రూలు శుభాకాంక్ష సందేశాలను పంపారు.

బెంగాల్ బీహారుల్లో వడదెబ్బ

పాట్నా, జూన్ 6

బీహారులో 15 రోజులనుంచీ వడదెబ్బతగల్లి పందమందికి పైగా మరణించారు. గ్రామసీమల్లో ఎన్నో పశువులు అసువులు బాశాయి.

బెంగాల్‌లో మాల్దా, మురిదాబాద్, నదియా, హూగ్లీ, 24 పరగణాజిల్లాలు వడదెబ్బకు బాగా గురయ్యాయి.

ఓవర్‌సీర్ - డ్రాఫ్ట్స్‌మన్ కోర్సులు
కాలేజి 27-6-58 న ప్రారంభము

సివిల్, మెకానికల్ & ఎలక్ట్రికల్ కొలతలు, ప్లింథింగ్ గ్రూపులలో లోయరు, హయ్యరు గ్రేడ్ గవర్నమెంటు టెక్నికల్ పరీక్షలకు, రేడియో సర్వీసింగులో సిబి & గిల్బర్ట్ లండను పరీక్షలకు శిక్షణ ఇవ్వబడును. S. S. L. C. తప్పినా, ఫెయిలయినా, కాంపోజిట్ కోర్సులు లేకపోయినా చదువవచ్చును. హాస్టలు వసతి, ఆధునిక టెక్నికల్ లైబ్రరీ, వ్యక్తిగతమైనశ్రద్ధ, ఎక్కువ రాబడి పరీక్ష ఫలితములు తప్పనిసరిగా ఉద్యోగములు యిప్పించుట మా ప్రత్యేకతలు.

ఆదివారంకూడా చదువవచ్చును. ఆఫీసులో పనిచేయుచు వారెంతయో తగుదురు. వారికిప్రత్యేక ఏర్పాటులు చేయబడును. ప్రాస్పెక్టస్, అప్లికేషను ఫారములకు రు. 1-0, సెంటర్ పరీక్ష ధరితములు గల కాపీకు లేలండరుకు మరి రు. 3-25 మనియార్డరు ద్వారా పంపి పొందవచ్చును.

ఐ. జానకిరాదుయ్య, ప్రిన్సిపాల్.

ది మార్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్
ఫోన్: 337 గాంధినగరం, విజయవాడ-2. గ్రామ్: MENCO
PUBLICITY ARTS

విళంబినామ సంవత్సర
దాక్షిణాయన శ్వేతమాసం
బహుళ షష్ఠి రా॥ 11.27
ధనిష్ట రా॥ 2-32

విశాలాంధ్ర

శనివారం 7-6-58
శకమాన జ్యేష్ఠం 17-1880

డిగోల్ అహంకారం

నూతన ఫ్రెంచి ప్రధాని డిగోల్ ఆల్జీరియాలో చేసిన ప్రసంగం అతనిలో మూర్తీభవించిన సామ్రాజ్యవాద అహంకార ధోరణికి చిహ్నంగా ఉన్నది.

ఆల్జీరియాలో తిరుగుబాటు చేసినఫ్రెంచి సేనానులను డిగోల్ తన ప్రసంగంలో సమర్థించాడు. వలస దారుల ఫాసిస్టు తిరుగుబాటు 'ఫ్రాన్స్ పునరుజ్జీవనానికి' నాందీవాచకమన్నాడు.

ఇకముందు ఆల్జీరియా దేశస్తులు, అక్కడ నివాసం ఏర్పరచుకున్న ఫ్రెంచివలసదారులు-ఫ్రెంచి పౌరులుగానే భావించబడతారని అంటూ ఆల్జీరియా స్వాతంత్ర్య సమస్యను పక్కకు నెట్టాలనియత్నించాడు. మరొక మూడు నెలల్లో నూతన రాజ్యాంగం ప్రకారం ఎన్నికలు జరుగుతాయని ప్రకటించాడు.

ఆఫ్రికాఖండంలో 90 లక్షల జనాభా కల్గిన ముస్లిం దేశం ఆల్జీరియా. వెనుకబడిన ఈ ఆఫ్రికా భూభాగాన్ని ఫ్రెంచి సామ్రాజ్యవాదులు ఆక్రమించుకుని, అచ్చట ఆర్థిక సంపదంతా కొల్లగొట్టుతున్నారు.

కోటి దేశాలైన ట్యునీషియా, మొరాకోలవలె తమ దేశానికికూడా స్వాతంత్ర్యం కావాలని ఆల్జీరియా వాదులు తీవ్ర పోరాటం సాగిస్తున్నారు.

ఫ్రెంచి సామ్రాజ్యవాదులు ఆల్జీరియా జాతీయ వాదులు గుర్తించక పోగా ఆల్జీరియా స్వాతంత్ర్య పోరాటంపై పైశాచిక హత్యాకాండ సాగిస్తున్నారు. వేలాది ఆల్జీరియా స్వాతంత్ర్యయోధుల ప్రాణాలను బలి గొంటున్నారు.

ఇట్టి పరిస్థితిలో ఆల్జీరియా వాదినికూడా ఫ్రెంచి పౌరులుగానే భావిస్తామని డిగోల్ ప్రకటించడం, ఆల్జీరియా జాతీయోద్యమాన్నే అవమానించటం. ఆల్జీరియా దేశస్తులైన 90 లక్షలమంది ముస్లిములను, ఆ దేశ సంపదను దోపిడీ చేయడానికై వచ్చి స్థిరపడిన 10 లక్షలమంది ఫ్రెంచి వలసదార్లను ఒకే గాటిన గట్టి, అందరూ ఫ్రెంచి పౌరులే నడవటం, తోడేలుకు-మేకపిల్లకు పొత్తు గలవటం వంటిదేగాని వేరు కాదు. తమ మాతృభూమికి స్వాతంత్ర్యం కావాలని రక్త ధారపోస్తున్న ఆల్జీరియా ప్రజలకు, 'మీకు ఫ్రెంచి పౌరసత్వం ఇస్తున్నా' ననటంకంటె అసహ్యమైన మరొకటి ఉండబోదు.

సహజంగానే డిగోల్ ప్రకటనకు ఆల్జీరియా స్వాతంత్ర్యోద్యమ నాయకులు తీవ్ర అసంతృప్తి వెలిబుచ్చారు. ఆల్జీరియా పౌరులకు 'ఫ్రెంచి పౌరసత్వం' ఇస్తానన్న ప్రతిపాదన కొత్తదేమీ కాదని, 11 ఏండ్ల నాడు ఫ్రెంచి పరిపాలకులు చేసిన ప్రతిపాదనేనని, వారు స్పష్టంచేశారు. ఇది ఆల్జీరియా పౌరులకు ఏమాత్రం ఆమోదయోగ్యం కాదన్నారు. "మేము ఆల్జీరియా పౌరులుగానే ఉండదలుచుకున్నాము. అంతేకాదు; స్వతంత్ర ఆల్జీరియా పౌరులుగా ఉండదలుచుకున్నాము" అని అన్నారు.

ట్యునీషియా జాతీయవాదులు డిగోల్ ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ, 'ఈ ప్రకటన ఫలితంగా ఫ్రాన్సుకు - ఉత్తర ఆఫ్రికాకు గల సంబంధాలు మరింత విషమిస్తా' యన్నారు.

ఒక దశాబ్దం క్రితం ఫ్రెంచి సామ్రాజ్యవాదులు మాట్లాడిన పద్ధతిలో నేడు తిరిగి డిగోల్ మాట్లాడుతున్నాడని ఈ నైఖరి ప్రమాదకరమని మొరాకో జాతీయవాద వర్గాలు వ్యాఖ్యానించాయి.

ఆల్జీరియాపై ఫ్రెంచి సామ్రాజ్యవాదపాలనను, దోపిడీని కొనసాగించటమే డిగోల్ లక్ష్యమని, అతని ప్రసంగం ద్వారా స్పష్టమౌతున్నది.

ఈ నైఖరి ఫలితంగా ఆల్జీరియా సమస్య శాంతియుతంగా పరిష్కారంకాదు. ఆల్జీరియా ప్రజల స్వాతంత్ర్య పోరాటం మరింత తీవ్రతరమై తీరుతుంది

అధికాహారోత్పత్తికై నిర్మాణాత్మక సూచనలు

ప్రదేశ్ రైతుమహాసభ తీర్మానం

హైదరాబాద్, జూన్ 5

అధికాహారోత్పత్తికి అనుసరించవలసిన మార్గాలను వివరిస్తూ యిటీవల నైరాలో జరిగిన ప్రదేశ్ రైతుమహాసభ ఈ క్రింది సూచనలను చేసింది :

ఏటేటా 30 లక్షల టన్నుల ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకుంటూ 120 కోట్ల రూపాయిల ధనాన్ని విదేశాలకు చెల్లించడంవల్ల, జీవాభ్యుదయ పథకాలకు కోతపెట్టవలసి వస్తోంది. యంత్రాల దిగుమతికి అత్యవసరమైన విదేశీమారక ద్రవ్యం తిండిగింజలకు ఖర్చయిపోవడం జరుగుతోంది. ఆహారసమస్యను పరిష్కరించడంపైనే ప్రణాళికా విజయం చాలవరకు ఆధారపడివుంది. అందువల్ల ఈ సమస్యను పార్టీసమస్యగా మాడరాదు. ఇది మొత్తం జాతికి సంబంధించిన సమస్య. అధికాహారోత్పత్తి చేయడం దేశభక్తితో కూడిన చర్య అవుతుంది. ఆహారసమస్య సత్వర పరిష్కారానికి దేశంలో పెద్దఎత్తున ప్రచారం చేయవలసివుంది. ఇందుకుగాను పార్టీ రాజకీయాల పరిధులు దాటి విశాల జాతీయ దృష్టితో అన్ని పార్టీల, ప్రజాసంస్థల సహకారాన్ని తీసుకొని, రైతాంగములో ఉత్సాహం, పట్టుదల రేకెత్తించడం అవసరం. ఇందుకు రాష్ట్ర - కేంద్ర ప్రభుత్వాలు సత్వరచర్యలు తీసుకోవాలని ఈ మహాసభ కోరుతోంది.

ఆంధ్రలోగల అవకాశాలు

ఆంధ్రప్రదేశ్‌లో అధికాహారోత్పత్తికి చక్కటి అవకాశాలున్నాయి. వీటన్నిటినీ సద్వినియోగం చేయడానికి రైతాంగము, ప్రభుత్వము ఒక నూతన దృక్పథంతో కలిసి పని చేయడం అవసరమని ఈ మహాసభ భావిస్తోంది.

1. ఆంధ్రప్రదేశ్ మైనర్ ఇరిగేషన్ పథకాలకు, మధ్యరకం ప్రాజెక్టుల నిర్మాణానికి వున్న అవకాశాలను తాలూకా, జిల్లాలవారీగా పరిశీలన జరిపి, తక్కువ ఖర్చుతో, సత్వర ఫలితాలనిచ్చే స్కీములను వెంటనే ప్రారంభించాలి. ఇందుకుగాను ఇరిగేషన్, రెవెన్యూ డిపార్టుమెంటు అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి తాలూకా, జిల్లా ఇరిగేషన్ సలహాసభలు జరపాలి విశాల ప్రాతిపదికపై సలహా సంఘాలను ఏర్పాటు చేయాలి.

2. చెరువు నిర్మాణం, మరమ్మత్తు కార్యక్రమాలు, పంటకాల్వల నిర్మాణం, మరమ్మతు వగైరా కార్యక్రమాలు కంట్రాక్టర్లకుగాక ఆయా స్థానిక రైతు, కూలీ సంఘాలకు లేదా పంచాయితీలకు అప్పగించాలి.

3. జాతీయ విస్తరణ పథకాలలో మైనరు ఇరిగేషన్ పనులకు, అధికాహారోత్పత్తి కార్యక్రమాలకు ప్రాముఖ్య మివ్వాలి.

4. రాష్ట్రావసరాలకు సరిపడి వంతగారసాయనికి ఎరువులను తెప్పించడానికి, వాటిని సకాలంలో రైతులకు అందించడానికి ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవాలి. రసాయనిక ఎరువుల ధరలపై కంట్రోలు పెట్టాలి. పచ్చి ఆకు ఎరువులను రైతులు పెంచడానికి నీటి సౌకర్యం వగైరా చేయాలి.

5. ఇంతవరకు నిర్మాణం అయిన ఇరిగేషన్ ప్రాజెక్టులక్రింద సాగు కావలసిన భూమినంతా సాగులోకి తీసుకువచ్చేందుకు రైతులకు ప్రత్యేక సౌకర్యాలను ప్రభుత్వం కలుగచేయాలి. పెద్ద భూఖండాలు కలిగిన భూస్వాములు తమ భూములనుసాగులోకి తీసుకురాని ఎడల, అట్టివాటిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి

6. మెట్ట ప్రాంతాల వ్యవసాయాభివృద్ధికిగాను విద్యుచ్ఛక్తి సప్లయి చేయడానికి ప్రభుత్వం ప్రాధాన్యత యివ్వాలి.

7. క్విట్టిండియా రోజు క్రింద అదనంగా కొట్టుకొన్న పాత ఇరుకు దారులే వున్నాయి.

సోవియట్ ప్రగతి అద్భుతం. తమకున్న వనరుల లోంచే వారి అద్భుత ప్రగతిని అతి త్వరలో సాధించారు. వారి భవనాలు అమెరికాకు నకలుగా కనిపిస్తాయి. అని ముఖర్జీ అన్నారు.

సాగులోకి తీసుకురావలసిన భూమికి అవసరమైన కాల్వలన్నింటినీ ముఖ్యంగా పెదనందిపాడు పైలట్ కాల్వ స్కీమును వెంటనే శాంక్షన్ చేసి పని ప్రారంభించాలి. డెల్టాలోనున్న మూడంగుళాల తూములన్నింటినీ పెద్దవి చేయాలి. ఇతర తూములను, డ్రాపులను రిమోడల్ చేయాలి. కేంపాడు చానల్ క్రింద పిదప పంట ఏరియాను దీర్ఘకాలపు పంట ఏరియాగా మార్చాలి.

8 కె. సి. కెనాలుక్రింద ఆదిలో ఆశించిన విధంగా మరో 2 లక్షల యకరాలు సాగులోకి వచ్చేందుకుగాను ప్రభుత్వం వెంటనేఅవసరమైన సర్వేలు తీసుకోవాలి. తుంగభద్ర దిగువకాల్వ క్రింద కడప, కోయిల్ సాగర్ మొదలగు ప్రాజెక్టుల క్రింద సాగులోకి రావలసిన భూములను వెంటనే సాగులోకి తీసుకువచ్చేందుకు చూడాలి.

9. నిజాం సాగర్ ప్రాజెక్టు క్రింద కాల్వలను రీమోడల్ చేసి, మెయిన్ కాల్వను పెడల్వ చేసి 2 లక్షల 10 వేల యకరాలు సాగు అయ్యే పథకాన్ని వెంటనే అమలు జరపాలి.

10. గోదావరి ఆనకట్టపైన పట్టిసీమను ఆరు అడుగులకు పెంచే స్కీమును వెంటనే అమలుజరపాలి. అలాగే ఏలేరు రిజర్వాయరుస్కీమును అమలు జరపాలి.

11. వరదనివారణ పథకముక్రింద కొల్లేరు మొత్తము స్కీమును చురుకుగా అమలు జరపాలి. అనగా బుడమేరు డైవర్షన్ స్కీము, పుస్సపేరును విస్తృతం చేయుట, తమ్మిలేరు, ఎర్రకాల్వ, బుడమేరు ప్రాజెక్టుల నిర్మాణములను వెంటనే ప్రారంభించాలి.

12. క్రొత్తగా నిర్మాణమయిన నీటి వనరుల క్రింద అభివృద్ధి పన్నును కొన్ని ఏళ్ళు వాయిదా వేయాలి. నీటితీరువా రేట్లను తగ్గించి రైతాంగానికి ప్రోత్సాహం కల్గించాలి.

13 ఏయే ప్రాంతంలో ఏయే విత్తనాలవల్ల హెచ్చు పంటలు పండించవచ్చునో వ్యవసాయశాఖాధికారులు ఆయా ప్రాంత పరిస్థితులను బట్టి బాగా ప్రచారం చేయాలి. అట్టి విత్తనాలను తక్కువ ధరలకు రైతులకు సప్లయి చేయాలి.

14. తక్కాసీ నిబంధనలను సవరించి, వ్యవసాయ తరుణానికి ముందుగానే అప్పులను సులభంగాను, త్వరగాను మంజూరు చేయడానికి వీలయేటట్టు చూడాలి. పేద రైతులకు, కవులుదారులకు తెలంగాణా ప్రాంతంలో భూములను కొని, భూస్రా ఫారాలున్నవారికి ఎలాంటి ఆటంకం లేకుండా అప్పులు దొరికేటట్లు చూడాలి.

15. ఎరువుల అప్పులు మంజూరు చేయుటలోను; ఇరిగేషన్ పథకాలు మంజూరు చేయడంలోను, వాటి నిర్మాణంలోను అధికారులు చేస్తున్న జాప్యాన్ని అరికట్టాలి. లంచగొండితనానికి, బూరాక్రటిక్ పద్ధతులకు స్వస్తి చెప్పి, ప్రజాసహకారంతో పనులు సాగించాలనే ధోరణిని ఉద్యోగులలో కలిగించాలి.

అధికాహారోత్పత్తికి అవసరమగు నీటి వనరులు, ఎరువులు, పరపతి సదుపాయములు, ధరలకల స్థిరీకరణ యివి ఎంతేని అవసరము, అయితే భూసంస్కరణలు అమలు జరుపుట ద్వారా రైతుకూలీల పుత్సాహమును రేకెత్తించుట అధికాహారోత్పత్తికి అత్యంత అవసరమగు విషయం. ఈ విషయం కేంద్ర ప్రభుత్వం కూడా గుర్తించిపదేపదే హెచ్చరించినా పనరాష్ట్రప్రభుత్వం భూసంస్కరణల కొరకు చిత్తశుద్ధితో కృషి చేయకపోవుట విచారకరం. అధికాహారోత్పత్తికైనూచనలనుఅమలుజరుపుటకు సత్వరం కృషి చేయాలి.

రైతుసంఘ కార్యకర్తలు పై సూచనల ప్రాతిపదికపై ఆందోళన సాగిస్తూనే రెండవపైపున అధికాహారోత్పత్తికిఉన్న అన్ని అవకాశాలను పరిశీలించాలి. తాలూకా, జిల్లావారీగా సమావేశములు జరిపి, విపరమైన నివేదికలు తయారుచేయాలి. రైతులు చొరవతో చెరువుల, కాల్వల మరమ్మతులు చేసే కార్యక్రమాలకు పూనుకొనేటట్లు ప్రోత్సహించాలి.

అసరిక వ్యవసాయానికి సంబంధించిన సాంకేతిక వివరాలన్నీ తెలుసుకొని, వాటిని రైతాంగానికి వివరించాలి.

అధికాహారోత్పత్తిని ఒక ఉద్యమంగా కొనసాగించాలని ఈ మహాసభ విజ్ఞప్తి చేస్తోంది.

జవుళి పరిశ్రమ పరిస్థితులను పరిశీలించడానికి ఏర్పడిన కమిటీవారు బొంబాయిలో సమావేశం జరుపుతున్నారు.

'నాట్య వేదం' గ్రంథం ఆవిష్కరణ

నాటక కళా పరిషత్తు ఆఖరురోజు సమావేశ విశేషాలు

గుడివాడ, జూన్ 5

ఆంధ్ర నాటక కళాపరిషత్తు ఆఖరురోజు సమావేశంలో శ్రీ జమ్ములమడక మాధవరామశర్మగారు రచించిన 'నాట్యవేదం' గ్రంథాన్ని, శ్రీ ఆర్. బి. రామకృష్ణంరాజుగారు ఆవిష్కరించారు.

నేటితో నాటకకళాపరిషత్ సమావేశాలు ముగిశాయి.

నేటికార్యక్రమంలో శ్రీయుతులు బి. యల్. సుందరరావు, ఎం. ఎస్. రామాచారి, కరికపాటి రాజారావుగారలు ప్రసంగించారు.

శ్రీ రాజారావు ప్రోత్సాహిక సమాజాలలో నాటక నిర్ణయం జరిగిన తర్వాత పాత్రల నిర్ణయంలో గల సాధకబాధకాలనుగురించి విపులంగా చెప్పారు. ఒక పాత్రను ఒక నటునికి ఇచ్చేటప్పుడు అతని దేహపుష్టి, మానసిక ప్రకృతి, సంఘంలోగల స్థానంచూసి ఇవ్వాలన్నారు. శ్రీ పాత్రల నిర్ణయం చేసేటప్పుడు నాయకునికి నాయికకు వుండవల్సిన వయస్సు, ఒడ్డూ, పొడుగూ తారతమ్యాలు గమనించాలని శ్రీ రాజారావు అన్నారు. నటుల పాత్ర పోషణ తృప్తికరంగా లేకపోతే చివరిసారి రిహార్సల్ లోపైనాసరే పాత్రలకు మార్చడానికి వెనుతీయరాదన్నారు.

శ్రీ రామాచారి నాట్యసంస్థల నిర్వహణను గురించి మాట్లాడుతూ మనకు ప్రచారం లోపంతోపాటు నిర్వహణలోపం కూడా ఎక్కువగా ఉన్నదన్నారు.

గ్రంథావిష్కరణ

తర్వాత భారత సంగీత నాటక అకాడమీవారు ఇచ్చినసంగీత సహాయంతో అచ్చయిన శ్రీ జమ్ములమడక మాధవరామశర్మగారి నాట్యవేదం మొదటిభాగం, తెలుగు అనువాదాన్ని శ్రీ రామకృష్ణంరాజుగారు ఆవిష్కరించారు. శ్రీ శర్మగారి ప్రతిభనుగూర్చి శ్రీయుతులు మేలంగి సత్యన్నారాయణరావు, దాసి గోవిందరాజులు, పసల సూర్యనారాయణరావుగారలు ప్రసంగించారు. శర్మగారు నూతన పద్ధతిలో పత్రికలు [illegible] ఈ గ్రంథాన్ని శ్రీ శర్మగారు శ్రీ బండారు కనకలింగేశ్వరరావుకు [illegible] అంకితం ఇచ్చారు.

మధ్యాహ్నం నుంచి [illegible] ప్రదర్శనలలో శ్రీ పి.ఎస్. భాస్కరరావు, శ్రీ కొడాలి ఆదిశేషయ్యగారల దుర్యోధన ఏకపాత్రాభినయం, సులేమాన్ మిత్రబృందాన్ వారి 'రైలుదోపిడి' ప్రభాకర నాట్యకుండలివారి 'చావకూడదు' నటరాజ కళాసమితివారి 'పంజరం' విజయ ఆర్ట్ థియేటరువారి 'కొంకణపల్లి' నాటికాప్రదర్శనలు జరిగినవి.

ఇందులో 'చావకూడదు' నాటికలో అన్నీ శ్రీ పాత్రలే. వీటన్నిటిని శ్రీలే నిర్వహించారు.

తర్వాత గీతా నృత్యకళామందిరం వారి జాలరి నృత్యం, మధురానగరి, మహిషాసుర మర్దని నృత్యాలు ప్రదర్శితమైనవి. అంతటితో 21 వ నాటక కళాపరిషత్తు ప్రదర్శనలు ముగిసినవి. శ్రీ రాజ వెంకటరామయ్య అభివందనలు తెలిపారు.

కళాకారులపట్ల సోవియటు ప్రభుత్వ ఆదరం

లక్నో, జూన్ 4

ఇటీవల పదిహేనుగురు శాస్త్రజ్ఞులు రష్యాలో 25 రోజులపాటు పర్యటించి మన దేశానికి తిరిగి వచ్చారు. సెంట్రల్ డ్రగ్ రీసెర్చి ఇన్‌స్టిట్యూట్ డైరెక్టరు డాక్టర్ బి. ముఖర్జీ వారిలో ఒకరు. తాయన రెండుపార్శ్వ ప్రపంచ పర్యటనచేసి దాదాపు అన్ని దేశాలను చూశారు.

ఆయన ఐ. పి. ఎ. విలేఖరితో మాట్లాడుతూ రష్యాలో నేటి పరిస్థితులు అద్భుతంగా వున్నాయని కొనియాడారు.

"అలాంటి దేశంలో స్థిర నివాసం ఏర్పరచుకోవాలని వుంది నాకు" అని ఆయన అన్నారు. రష్యాలో రాజకీయపేత్తకన్న కళాకారులకు, శాస్త్రజ్ఞులకు గౌరవం హెచ్చు అన్నారు. ఒకచోట ఒక అకాడమీషియన్‌కి స్వగతం ఇవ్వడం కోసం ముగ్గురు కేంద్ర మంత్రులు లేచి నిలుచున్న ఉదంతాన్ని ఆయన పేర్కొన్నారు.

రష్యావారు విజ్ఞాన శాస్త్రాన్ని ప్రజాశ్రేయస్సుకు వినియోగిస్తున్నారు ప్రపంచంలో ప్రచండ వేగంగల జెట్ విమానాలను వారు పౌర విమానాలకూ వాటికి ఉపయోగిస్తున్నారు. ఢిల్లీ-మాస్కో విమానయానం మొదలైన తర్వాత ఈ జెట్ విమానాల్లో భారతీయులు కూడా ప్రయాణం చేయవచ్చును.

సరిహద్దునున్న తర్మెజ్ పట్టణం చూడదగ్గది. ఇందులో రష్యా పైపున ఉన్న భాగం చాలా వెనకాంచింది. ఆధునిక సౌకర్యాలన్నీ అక్కడున్నాయి. కంటెత పైపున ముస్లిం

ఖాన్ సాహెబ్ హత్యకు ప్రధాన కారకుడు

అల్లామా మష్రికీ అని వెల్లడి

లాహోర్, జూన్ 5

ఖాక్సార్ నాయకుడయిన అల్లామా మష్రుకీ రాజకీయ దురాశ, వ్యక్తిగత కక్షలే డాక్టర్ ఖాన్ సాహెబ్ దారుణహత్యకు కారణమని, ఆ హత్యను గురించిన పోలీసు దర్యాప్తులో బయటపడింది.

పోలీసు దర్యాప్తు పూర్తి అయిందని పశ్చిమ పాకిస్తాన్ పోలీసు ఇన్‌స్పెక్టరు జనరల్ ఏ. బి. అవాన్ నేడుపత్రికావిలేఖరులతో అన్నారు. సాక్ష్యంలోకొంతమాజువాణీగానూ, కొంత రాతమూలకంగానూ సేకరించామని ఆయన చెప్పారు.

ఈసాక్ష్యం ఆధారంతో అల్లామా మష్రుకీ, ఖాన్ సాహెబ్‌ను పొడిచి చంపిన అట్టా మహమద్, మహమద్ సామీన్, ఫతేమహమద్, మహమద్ రఫీలపై కేసులు పెట్టామన్నారు.

డాక్టర్ ఖాన్‌సాహెబ్ హత్య ఒక కుట్ర ఫలితమనీ, ఈ కుట్రకు నాయకుడు అల్లామామష్రుకీ అనీ దర్యాప్తులో తేలిందనికూడా అవాన్ తెలిపారు. ఈ కుట్రలో పొడిచి చంపే పాత్రధారిమాత్రం అట్టా మహమద్‌కి కేటాయించారన్నారు. హత్యకు కారణాలు అల్లామామష్రుకీ రాజకీయ దురాశ, వ్యక్తిగత కక్ష అని తెలిపారు.

డాక్టర్ ఖాన్‌సాహెబ్‌ని పొడిచిన కైబరు పోలీసులకు దొరికిందనీ, అల్లామామష్రుకీ ఇంటిలో ఒక రైఫిలూ, రెండు కైబరులూ, లైసెన్సులులేని రెండు పిస్తోళ్లూ, 24 తోటాలూ 174 లైసెన్సులేని బాకులు దొరికాయనీ అవాన్ తెలియజేశారు.

ఒక విలేఖరి అడిగిన ప్రశ్నకు జవాబుచెప్తూ అట్టా మహమద్ ఖాక్సార్ సంస్థలో ఎన్నడూ సభ్యుడు కాడన్నారు.

అల్లామా మష్రుకీ ప్రధాన అనుచరులలో ఒకడయిన ఖుర్షీద్ ఖాలిక్ అప్రూవర్‌గా మారిపోయాడనికూడా ఏ. బి. అవాన్ వెల్లడి చేశారు. ఖాక్సార్ సంస్థ అధ్యక్ష పదవిని అల్లామా మష్రుకీ తాను స్వయంగా ఖాలిక్‌కి ఇచ్చాడు. ఇప్పుడా సంస్థనిషిద్ధం.

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ పరీక్షా ఫలితాలు

తిరుపతి, జూన్ 4

1958 మార్చి ఏప్రిల్ నెలల్లో జరుపబడిన పరీక్షలలో ఉత్తీర్ణులయిన వారి నంబర్లు.

బి. ఎస్ సి. డిగ్రీ పరీక్ష

2 వ భాగం - ఎ

మెయిన్ సబ్జక్టు

ప్రథమశ్రేణి : 6 65 66 72 74 77 79 81 82 87 90 92 93 96 99 100 03 నుండి 06 10 12 18 80 82 87 91 95 96 98 200 03 04 08 09 25 29 310 12 13 16 18 28 26.

ద్వితీయ శ్రేణి : 76 80 86 101 78 83 85 86 97 216 19 303 05 నుండి 07 09 11 15 19 20 25 27 41 45.

తృతీయశ్రేణి: 2 68 70 83 89 91 94 95 97 102 07 09 11 77 88 89 99 202 05 నుండి 07 11 13 15 18 21 26 నుండి 28 31 33 34 304 08 21 22 24 29 నుండి 36 38 నుండి 40 42 నుండి 44 46 49

2 వ భాగం - బి

సబ్సిడరీ సబ్జెక్టు

ప్రథమశ్రేణి: 65 66 72 118 82 87 91 95 96 98 303 నుండి 05 10 12 13 16 41.

ద్వితీయశ్రేణి : 74 76 82 99 100 04 06 13 77 80 85 86 204 06 25 27 34 306 07 11 18 20 23 25 35 45.

తృతీయశ్రేణి : 6 70 77 79 నుండి 81 86 87 90 92 93 96 101 03 05 08 నుండి 10 12 16 17 19 22 83 89 91 200 03 07 నుండి 09 11 16 18 19 26 29 309 15 19 21 26 27 30 33 34 36 43 44 46.

బి. ఇడి. పరీక్ష

ప్రథమ శ్రేణి : లేదు.

ద్వితీయ శ్రేణి : 7 33 53 54 62 74 77 78 90 99 101 17 నుండి 19 43 55 58 59 61 85 92 98 205 08.

తృతీయ శ్రేణి : 2 3 5 8 10 నుండి 14 18 19 21 22 26 27 30 37 నుండి 42 45 46 48 నుండి 52 55 56 58 నుండి 60 64 65 67 69 నుండి 72 81 83 84 88, 91 నుండి 94 96 97 102 నుండి 04 06 07 22 నుండి 25 27 29 30 32 35 36 38 40 44 నుండి 46 48 50 51 53 54 57 62 నుండి 67 69 70 72 నుండి 74 76 78 81 83 84 86 87 89 91 93 నుండి 96 200 నుండి 02 06 07 10 12 నుండి 14.

1 వ భాగంలో ఉత్తీర్ణులు

4 23 24 28 32 35 36 66 80 82 86 95 100 12 నుండి 14 28 34 79 82 217 22 23 25 27.

2 వ భాగంలో ఉత్తీర్ణులు

141 56 77 203.

3 వ భాగంలో ఉత్తీర్ణులు

1 4 15 17 23 నుండి 25 28 29 31 32 35 36 63 80 82 86 95 100 16 23 28 31 33 34 37 39 41 52 56 68 71 75 79 82 88 203 09 15 నుండి 17.

క్రింది నంబర్లు గల విద్యార్థుల నుండి రావలసిన సర్టిఫికేట్లు వచ్చిన తరువాత, వారి ఫలితాలు ప్రకటింపబడతాయి.

9 16 34 43 44 47 57 61 68 73 75 76 79 87 89 98 105 08 09 20 26 42 47 49 60 80 90 99 204.

శ్రీ అవసరాల సూర్యారావు గారి 'పంజరం' నాటకం

నాటక కళాపరిషత్‌లో ప్రథమ బహుమతి

గుడివాడ, జూన్ 6

20 వ ఆంధ్ర నాటకకళాపరిషత్తు వార్షికోత్సవంలో పాల్గొన్న వివిధ ప్రదర్శనలకు నేడుదయం శ్రీ ఆర్. బి. రామకృష్ణంరాజుబహుమతులను ఆయా నిర్వాహకులకు పంచారు.

నాటకాలలో శ్రీ అవసరాల సూర్యారావు వ్రాసిన 'పంజరం'కు ప్రథమ బహుమతి వచ్చింది. నాటికలలో శ్రీ భమిడిపాటి రామచంద్రరావు వ్రాసిన 'మనస్తత్వాలు'కు లభించింది. ప్రదర్శనలో ర. స. న. సమాఖ్యవారి 'వంగవీరుడు' (రచన కొడాలినోపాలరావు), ద్వితీయబహుమతి నటరాజ కళాసమితివారి 'పంజరం'కు వచ్చింది. నాటికలలో ప్రథమ బహుమతి 'వెంకన్నశాపురం' (రచన ఎం. లింగమూర్తి), ద్వితీయబహుమతి ఆచార్య ఆత్రేయ వ్రాసిన 'చావకూడదు'కు లభించింది.

దుర్యోధన ఏకపాత్రాభినయానికి ప్రథమ బహుమతి శ్రీ పి. రామకృష్ణమూర్తి (తెనాలి)కి, ద్వితీయ బహుమతి శ్రీ గూళిపాళ్ళ సీతారామశాస్త్రికి లభించింది. ఉత్తమ నటుడు శ్రీ కె. వెంకటేశ్వరరావుకు లభించింది.

శ్రీయుతులు దేవరకొండ వెంకట సుబ్బారావు, గుండిమెడ వెంకట సుబ్బారావు, త్రిపుర్నేని శివప్రసాదరావు, శ్రీనివాస చక్రవర్తి, వేమూరి ఆంజనేయశర్మ, కరికపాటి రాజారావు, పోణంగి శ్రీరామ అప్పారావు, వి. సూర్య ప్రకాశరావు, సోమంచి యజ్ఞన్న శాస్త్రిగారలు న్యాయనిర్ణేతలుగా పనిచేశారు.

శ్రీ యస్వోజు మాధవాచార్యులు నాటక కళాపరిషత్తు సమావేశం జయప్రదం చేసిన వారందరికీ కృతజ్ఞత చెప్పారు. ప్రత్యేకంగా పరిషత్తు విశేషాలు ఏ రోజు కారోజు ప్రచురించిన 'విశాలాంధ్ర' సంపాదక వర్గాన్ని ఆయన అభినందించారు.

విశాఖ, కొచ్చిన్ రేవుల అభివృద్ధి

న్యూఢిల్లీ, జూన్ 5

విశాఖ, కొచ్చిన్ రేవుల అభివృద్ధికి ప్రభుత్వం ఒకపథకంతయారుచేసింది. ఈ పథకం ప్రకారం రెండురేవుల లోనూ ప్రత్యేకంగా రేవు కార్మికుల బోర్డులను నెలకొల్పుతారు. రేవు కార్మికులు తగినంతమందిని సమీకరించి, త్వరగా పనులు చేయించడం ఈ బోర్డుల బాధ్యత కార్మికుల భద్రత, ఆరోగ్యం వగైరాలను కూడా ఈ బోర్డువారు చూస్తారు. కార్మికుల సంక్షేమనిధి, ప్రావిడెంట్ ఫండు వగైరా వ్యవహారాలను కూడా వీరు చూస్తారు. ఈ పథకాన్ని రేపు కాబినెట్ ప్రకటించారు.

నాగపూర్‌లో గాలివాన

నాగపూర్, జూలై 5

నాగపూర్‌లో గాలివానవల్ల ఒక బిల్డింగు ఒక కుర్రవాడు మరణించారు. పాలామంది గాయపడ్డారు. 2 గంటలో విద్యుచ్ఛక్తి ఆగిపోయింది. గంటకు 100 మైళ్ళ వేగంతో గాలి వీచింది. చెట్లన్నీ తీగలన్నీ తెగిపోయాయి.



పశ్చిమ గోదావరిజిల్లా కొడమంచిలిలో ఇటీవల జరిగిన రాష్ట్ర కమ్యూనిస్టు కమిటీ సమావేశం సందర్భంలో తీసిన ఫొటో

లేఖలు

కోవూరుపల్లె పంచాయితీ ఎన్నికలు

మహాశయా,

కావలి తాలూకా కోవూరుపల్లె గ్రామం 1958 ఏప్రిల్ 1వ తేదీన పంచాయితీగా ప్రకటించబడింది. జూన్ 1వ తేదీ లోగా ఎన్నికలు జరుపవలసిందిగా డిస్ట్రిక్ట్ లోకల్ బోర్డు అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ (కడప) వుత్తర్వులు జారీచేశారు. కాని యింతవరకు ఎన్నికల గురించి యే లాంటి ప్రయత్నాలు జరుగలేదు. ఇందుకు కారణమేమిటని విచారించగా 8వ వార్డులోని (370 మంది ఓటర్లు) కొంతమంది స్వార్థపరులు తమ చిరకాల పెత్తందారీతనానికి భవిష్యత్తులో భంగం కల్గుతుందనే దురుద్దేశంతో కేవలం తమ ఒకేఒక (8 వార్డు) వార్డును పంచాయితీగా యేర్పరచాలని, అట్లు కాని పక్షంలో ఆ వార్డును తమ ముఠాదారుని పెత్తనం క్రిందవున్న ప్రక్క గ్రామమైన అల్లిమడుగు పంచాయితీతో కలిపివేయాలని రీజినల్ పంచాయితీ ఆఫీసరుతో రాయబారం సల్పినట్లు, యిప్పటి ఎన్నికల నిలుపుదలకు అదే కారణమైనట్లు తెలియవచ్చింది.

వాస్తవంలో 8-వ వార్డులోని ఓటర్లలో 90 శాతం కోవూరుపల్లెకు ఒక పంచాయితీ కావాలని కోరుతున్నప్పుడు యెవరో కొంతమంది స్వార్థపరుల ప్రయోజనాలను దృష్టియందుంచుకొని తాత్కాలికముగా ఎన్నికలను ఆపుచేయడం ద్వారా గ్రామాభ్యుదయానికి గండికొట్టడం భావ్యంకాదు. అసలు ఒక రెవిన్యూ గ్రామములోనున్న వార్డును యింకొక రెవిన్యూ గ్రామంలోని పంచాయితీతో కలుపడం, శేష ఒక్కవార్డు కేప్రత్యేకంగా ఒక పంచాయితీని యేర్పరచడం అటు గ్రామ శ్రేయస్సుకు యిటు ప్రజానీక ప్రయోజనాలకుగానీ ప్రయోజనకారి కాదు.

ఇప్పటికైనా నిజానిజాలను తెలుసుకొని తక్షణం పై పంచాయితీకి ఎన్నికలు జరిపేందుకు రీజినల్ ఆఫీసర్ అవసరచర్యలు తీసుకోగలరని ఆశిస్తున్నాను.

వై. సుందరమూర్తి,
బిట్రగుంట.

అనంతగిరి పోస్టాఫీసు

మహాశయా,

నల్లగొండజిల్లా హుజూర్ నగర్ తాలూకా కోదాడుఫిర్కా అనంతగిరి గ్రామంలో ఒక బ్రాంచి పోస్టాఫీసు వుంది. అనంతగిరి, అమీన బాద, క్రిష్ణాపురం, యెంకటాయిపాలెం, అగ్రహారం, శాంతినగరం, భోజ్యాతండా, రాఘవాపురం, వెంకట్రామపురం, గోల్తంట, కనుతాపురం ఈ గ్రామాలన్నింటికీ అనంతగిరి పోస్టాఫీసు నుండే ఉత్తరాలు బట్వాడా జరుగుతుండాలి. సహజంగా అన్ని పోస్టు ఆఫీసులకు ప్రతి ఆదివారము "మెయిల్ రన్నర్" వచ్చి ప్రక్క గ్రామాలలో ఉత్తరాలు బట్వాడాజరుపుతూఉంటాడు. కాని, ఈ పోస్టాఫీసుకు ఆ వసతి కూడ లేదు. పై గ్రామాలవాండ్లు ఏదైనపనిమీద అనంతగిరివెళ్ళి ఉత్తరాలు అడిగి తెచ్చుకొంటున్నారు.

ఈ మధ్య కొన్ని కుభలేఖలు యెంకటాయిపాలెం గ్రామానికి వచ్చినాయి. అవి ముహూర్తం వెళ్ళిన 5 రోజులకు కాని ముట్టలేదు.

కాబట్టి ప్రభుత్వం యీ విషయాన్ని విచారించి, అనంతగిరి పోస్టాఫీసు నుండిగాని, కోదాడు హెడ్ పోస్టాఫీసు నుండిగాని ప్రతి గ్రామానికి ఒక రన్నర్‌ను నియమించి, ఉత్తరాలు కొరకై దబ్బాలు ప్రతి గ్రామాన కట్టించి ఉత్తరాలు బట్వాడా జరుపవలసిందిగా కోరుతున్నాను.

బి. గోశయ్య
యెంకటాయిపాలెం.

సార్వాపంటలపై సర్‌చార్జీలు

మహాశయా,

ఆంధ్రదేశంలో అగ్రికల్చరల్ లాండు కాలవైపేమెంటు పైపైటేలనీ, ఫీల్డు లేబర్సు పైపైటేలనీ, పెంచుటకు ఆపరేటివు పైపైటేలతో పాటుగా సర్‌చార్జీలు విధించి వసూలు చేస్తున్నారు.

గతసంవత్సరం 1366 ఫసలీ, సార్వాపంటపై విధించిన సర్‌చార్జీ కట్టుకోలేనని ఆందోళన చేయగా తాత్కాలికముగా రైతుల కళ్ళకు గంతులు చుచుటకు "స్టే" ఆర్డరు యిచ్చి యిప్పుడు 1366 ఫసలీ సార్వాపంట 1367 ఫసలీ సార్వాపంటలపై రూపాయకు ఎనిమిదిఅణాలు చొప్పునసర్‌చార్జీ వసూలు చేస్తున్నారు. అసలేపన్నులు నీటితీరువాలు కట్టలేక రైతులు యావదాస్తులు పదుమన్నారు. ఊడహరణకు ఫీరువరం తాలూకాలో సరిగూట్లపాడు ల్యాండు కోలవైపేమన్, సాగుబడీలో సర్‌చార్జీలు వసూలు చేస్తున్నారు.

పైసాపైటీలకు సంబంధించిన యావస్తు రైతు సోదరులు, పెద్దఎత్తున ఆందోళనచేసి, ప్రభుత్వము సర్‌చార్జీలు ఉపసంహరింపచేయుటకు కృషి చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇట్లు,
కె. మదుసూదనరావు,
నల్లవానితిప్ప.

రాజుపాళెం రాచెర్వు రైతుల కడగండ్లు

మహాశయా,

కడపజిల్లా బద్వేలు తాలూకా కలసపాడు ఫిర్కాకు చెందిన రాజుపాళెం రాచెర్వు పూర్వం ఆంధ్ర రాజులచేత నిర్మింపబడింది. జిల్లాలో అతి ప్రధానమైన చెర్వులు పోరుమామిళ్ళ, బద్వేలు చెర్వులను నిర్మించిన మట్టిరాజులు తమ వినోదం కొరకు ఈ చెర్వును నిర్మించారని కూడ ప్రతీతి యిడంకట్లు అను గ్రామంలోనున్న ఒక శాసనం ఈ చెర్వుల మట్టిదారుల చరిత్రలు వివరిస్తుందని చెప్పుతున్నారు. ఈ చెర్వు రెండు కొండలమధ్య చూడ ముచ్చటగావుంది. ఒకేచోట నేవున్న కట్ట అలుగు కలసి 300 అడుగులకు మించిలేదు. దీని నిర్మాణం కూడా పురాతన పూర్వుల ప్రత్యేకతను సూచిస్తుంది.

బ్రిటిష్ ప్రభుత్వం తన హయాంలో ఈచెర్వు ఆయకట్టు 580 ఎకరాలని నిర్ణయించింది. కాని యిప్పుడు దాదాపు 1400 ఎకరాలకు మించింది. ఇంత వ్యవసాయానికి నీరు చాలడంలేదు. పూర్వపు ఆయకట్టుకు రెండవ పంటకుకూడా నీరు సరిపోయేది. వ్యవసాయానికి నీరు చాలకపోవడానికి ఆయకట్టు పెరగడమే కారణం. దాదాపు 80 అడుగులవరకు పూడింది. బళ్ళు చెర్వులోనికి వెళ్ళడానికి అవకాశం లేకపోవడంవల్ల పూడి పేరుకపోయిన మండ్రుమట్టిని తీసివేయడానికి వీలు లేదు. అందువల్ల ఆయకట్టుకు నీరు తగినంత నిల్వవుండడానికి అలుగు పెంచి కట్టబలపరచడం తప్ప గత్యంతరం కనుపడదు.

అలుగు పెంచవలసినదిగా 1945 నుండి ఆయకట్టుదారులు, ప్రజా సంఘాలు ప్రభుత్వానికి వినతిపత్రాల ద్వారా తెలియజేస్తున్నారు. జిల్లా కలెక్టరు అధ్యక్షతను సమావేశమౌతున్న జిల్లా నీటిసలహాదారుల సంఘ స్థానికసభ్యులు ఈ విషయం ప్రభుత్వ దృష్టికి అనేకసారులు తీసుకువచ్చారు. కాని ఫలితము మాత్రము లేదు. ఉమ్మడి మద్రాసు రాష్ట్ర గవర్నరు శ్రీ శ్రీప్రకాశ్ అప్పటి ముఖ్యమంత్రి శ్రీ రాజగోపాలాచారి గార్ల దృష్టికి కూడ తేబడింది. 1953 లో ఆంధ్రరాష్ట్రం విడిపోయిన తరువాత అనేక వినతి పత్రాలు ప్రభుత్వానికి పంపించారు. కేంద్ర ప్రభుత్వంనుండి ఆర్థిక సహాయం అందగానే చిన్న నీటి వనరులు కొన్నింటిని, కొత్తవి కొన్ని పాతవి కొన్ని మరమ్మతులు చేయిస్తామని అప్పటిలో పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటువారు ఒక ప్రకటన చేశారు. ఈ చెర్వు అలుగు 3 అడుగులు ఎత్తు చేయడానికి 28 వేల రూపాయలు మంజూరు అయినట్లు కూడా అందులో తెలిపారు. ఇప్పటికి నాలుగు సంవత్సరాలు నిండినా యే చర్యా తీసుకోలేదు.

గత సంవత్సరం జూన్ నెలలో వచ్చిన వర్షాలకు చెర్వు అలుగునిండి ప్రవహించి ఆయకట్టు అంతా బాందు పోయింది. వేసిన పంటపు తీయడానికి నీరులేక భూమిలోనే వుండిపోయింది. చెరువు కాలువగణాలకు మించి పండలేదు. ప్రభుత్వం నీటి శిస్తుకూడా ఈ సంవత్సరం గద్దు చేసింది ఈ చెర్వు అభివృద్ధి చేయడం వల్ల యిప్పుడు సాగుచేయబడుతున్న 1400 ఎకరాలు కాకుండా అదనంగా 800 ఎకరాలు సాగులోనికి వస్తుంది.

ఇప్పటికైనా ప్రభుత్వం ఈ చెర్వును అభివృద్ధి పరచవలసిందిగా విన్నవిస్తున్నాను.

పేరూరు సుబ్బారావు.

తక్కావీ అప్పులు చెల్లించనందుకు భూములు జప్తు

అనంతపురం, జూన్ 2

అనంతపురం తాలూకా ఇటుకలపల్లి, ఆకుతోటపల్లి గ్రామాలలో దాదాపు ఇరవైమంది పేదరైతులు తక్కావీ అప్పులు వాయిదాలు చెల్లించలేదని వారి భూములను స్థానిక గ్రామ మునసబు జప్తు చేశాడు. ఈ విషయమై ఆ గ్రామ రైతులు నిన్నటిరోజు జిల్లా కలెక్టరు వద్దకు రాయబారంవెళ్లారు. తాలూకా రైతుసంఘ కార్యదర్శి శ్రీ పూలకుంట సంజీవులు, శ్రీ కురుగుంట సుబ్బారాయుడుగార్లు నాయకత్వం వహించారు. వారు జిల్లా కలెక్టరుకు ఒక వినతిపత్రం అందజేశారు.

జిల్లాకలెక్టరు జవాబిస్తూ, జమాబంది కాలంలో ప్రజలు వారి పంట పరిస్థితులు చెప్పుకోవాలనీ, మూడు నాలుగు వాయిదాలు చెల్లించని వారి వద్ద తప్పనిసరిగా వసూలుకు పూనుకుంటామని చెప్పారు. ఈ సంవత్సరం వాయిదా చెల్లించవలసిన రైతు ఆర్థిక స్థోమతను తాను స్వయంగా వెళ్ళి విచారణ చేస్తానని వాగ్దానం చేశారు. అక్కడికివచ్చిన ప్రతిరైతుతోనూ సంప్రదింపులు జరిపారు.

విత్తనం చల్లే ఈ తరుణంలో పేదరైతుల భూములు జప్తు చేసినట్లయితే పంటలకు నష్టంకలుగుతుందనీ, ఈ విషయంలో విచక్షణ చూపవలసిన అవసరం ఎంతో వుందనీ రాయబారవర్గ ప్రతినిధులు కలెక్టరుకు తెలియజేశారు. ఇటుకలపల్లి, ఆకుతోపల్లి, పూలకుంట, క్రిష్ణంరెడ్డిపల్లి, ప్రసన్నపల్లి, కక్కలపల్లి, రాచనపల్లి, కురుగుంట గ్రామాలలో పర్యటించవలసిందిగా కోరారు. ఈ గ్రామాలను తప్పనిసరిగా చూస్తానని కలెక్టరు వాగ్దానం చేశారు.

కదిరిలో గ్రామనాయక శిక్షణ శిబిరం

కదిరి, జూన్ 8

అనంతపురంజిల్లా కదిరితాలూకా తలుపుల బ్లాకుడెవలప్‌మెంటు శాఖవారు కదిరి నేమనబోర్డు పాఠశాలలో 28 నుండి 30 వ తేదీవరకు గ్రామ నాయకుల శిక్షణశిబిరం వడిపారు. 40మందికి గ్రామనాయకులకు శిక్షణ యివ్వబడింది.

కదిరి తహసీల్‌దారు శ్రీ సంజీవ రాయడుగారు ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంలో చిన్న వ్యవసాయ ప్రవర్ధనం, స్త్రీలకు సంబంధించిన చేతిపనుల ప్రదర్శనం ఏర్పాటు చేయబడ్డాయి.

ప్రణాళికా వృద్ధిశాలలు, ప్రజల కర్తవ్యం, వివిధ శాఖలద్వారా ప్రజలకు అందే సహాయం, గ్రామ నాయకులు గ్రామాభివృద్ధికి ఏలా సహాయపడాలి, తదితర విషయాలను గురించి వక్తలు వివరించారు.

కడపటిదినం హరిజనవాడకువెళ్ళి పిల్లలకు స్నానాలుజేయించి, యిండ్లను పిల్లలను ఎలా శుభ్రంగా వుంచవలసిందీ వివరించారు. ఇండ్లను పిల్లలను శుభ్రంగా వుంచుకొన్న కుటుంబాలకుబహుమతులుగా చీరలు,పంచెలు, వగైరా పంచిపెట్టారు.

శిక్షణ పొందడానికి వచ్చినవారికి వుచిత భోజన సౌకర్యాలు కల్గించబడ్డాయి.

మృతవీరుల స్మారకసభ

పేటపాలెం, జూన్ 2

మృతవీరులు కస్తూరి కుటుంబరావు, సజ్జా సూర్యభాలానందం, బండారు వెంకటేశ్వర్లుగార్ల స్మారక సభ నిన్న పేటపాలెంలో శ్రీ ముద్దన రంగారావుగారి అధ్యక్షతనుజరిగింది.

పెద్ద బజారులో జాండ్రపేట పంచాయితీ ఉపాధ్యక్షులు శ్రీ పన్నెమల్లి శాస్త్రినరావుగారు జెండా ప్రతిష్ఠాపన చేశారు.

శ్రీ నరహరిశెట్టి వెంకటస్వామి, జాంగ్లమూడి లక్ష్మీనారాయణ, పల్లిపోలు పాంబయ్యగార్లు మృతవీరుల గుణగణాలను ప్రస్తుతించుతూఉపన్యసించారు.

సభకు ముందు ప్రభలతో పెద్ద ఊరేగింపు జరిగింది. ముగ్గురు మృతవీరుల పేర మూడుప్రభలు కట్టారు. పంబిశెట్లపల్లి బండారు వెంకటేశ్వర్లు పేర నిర్మించిన ప్రభను పూలపల్లికి సామానుతోటి అలంకరించారు.

నాయనిపల్లి నారాయణబ్రాహ్మణ సంఘంవారు వారికుండిన యావస్తు సన్నాయిలు డోలుతీసుకొనివచ్చి సేవీకులు ఉలుకూనా వాయించారు.

సభానంతరం రాపూరిపేట యువజనసంఘంవారు "చిరంజీవులు" నాటికను, ఆనుమల్లిపేట బాలానందం నాట్యమండలివారు "వీరకుంకుమ" నాటికను ప్రదర్శించారు.

శ్రీ బాకరశంజిల్లా పాచిపెంటలో ఇటీవల పురజన సమావేశం జరిగింది. ఇక్కడవున్న ఆస్పత్రిని రెగ్యులర్ ఆస్పత్రిగా మార్చివేయాలని పజలు పత్రికలు కోరారు.

విశాఖరేవు కార్మికుల సమ్మె నోటీసు

విశాఖపట్నం, జూన్ 2

అఖిలభారత పోర్టు అండ్ డాక్ వర్కర్స్ ఫెడరేషను దేశంలోని అన్నిపోర్టులలోను జూన్ 16 నుండి సమ్మెచేయవలసిందిగా పిలుపు నిస్తూ 13 వ తేదీన ఢిల్లీలో తీర్మానించింది. ఆ ఆదేశానుసారం ఫెడరేషనుకు అనుబంధించబడ్డ విశాఖపోర్టు అండ్ పోర్టు కార్మికసంఘం నేడు స్థానిక పోర్టు అధికారులకు సమ్మె నోటీసు యిచ్చింది.

రేవు కార్మికుల పరిస్థితులను మెరుగుపరచడానికి దేశమంతటా వాటిని ఒకే తాటిపైకి తెచ్చే వుద్దేశంతో ప్రభుత్వంచే 1956 లో నియమించబడ్డ స్పెషల్ ఆఫీసరు శ్రీ చౌదరిగారి సిఫార్సులను అమలుజరపవలసిందిగా ఫెడరేషను తన కోర్కెల పత్రంలో కోరింది. ఆ కోర్కెల పత్రాన్ని ధృవీకరిస్తూ విశాఖ హార్బరు కార్మిక సంఘం 57 డిసెంబరులో జరిగిన సమ్మె పరిష్కార పత్రంలో యింకా అమలుకాని అంశాలను వెంటనే అమలుజరపాలనీ, మరికొన్ని పరిష్కారం కాని స్థానిక సమస్యలను కూడా చర్చించి సమ్మె నోటీసు జారీచేశారు.

శ్రీ చౌదరిగారి రిపోర్టు ప్రభుత్వానికి 1957 జూన్‌లోనే అందింది. అప్పటినుండీ ఫెడరేషను అనిశ్చితాన్నల అమలుకై ఆందోళనచేస్తూ వచ్చింది. బొంబాయిలో 58 జనవరిలో జరిగిన ఫెడరేషను కాన్ఫరెన్సు వాటి అమలుకై దేశవ్యాపిత సమ్మె జరపాలని తీర్మానించినా ప్రభుత్వానికి వ్యవధి యిచ్చే వుద్దేశంతో రెండు సార్లు ఆ నిర్ణయాన్ని అమలుపర్చకుండా వాయిదాపేస్తూ వచ్చారు.

మే 8, 9, 10 తేదీలలో ఢిల్లీలో ఈ విషయమై ప్రభుత్వానికీ, ఫెడరేషను ప్రతినిధులకు, పోర్టు అధికారులకు సంప్రతింపుల నిమిత్తం త్రైపాక్షిక సమావేశాన్ని కేంద్ర రవాణా కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ యేర్పాటు చేశారు. ఈ సంప్రదింపుల ఫలితం గా పరిష్కారం కుదురుతుందని ఆశించబడింది. కానితీరాచేసి అసమావేశంలోమంత్రిగారు రిపోర్టు అంది యేడాది కావస్తున్నా తమకు దానిపైఒక అభిప్రాయానికి రావడానికి వ్యవధి చాలలేదనీ, జూలై 15 వరకు గడువు కావాలని కోరారు. ఆఖరుకు ఫెడరేషన్ పెట్టిన కనీస ప్రాతిపదికలకు కూడా మంత్రిగారు అంగీకరించనందున సంప్రదింపులు విఫలమై సమ్మె చేయాలని నిర్ణయమైంది.

పెట్రోలు ప్రమాదంవల్ల ముగ్గురి మరణం

గుణుపురం, జూన్ 2

గుడారివద్ద నిలవచేసి వున్న పెట్రోలు తీస్తుండగా మంట పుట్టి ఇరువురు సెక్షన్ రేంజర్లు, ఒక లస్కరు మరణించారు. మరో ఇద్దరు ప్రమాదస్థితిలో వున్నారు.

సావర్కార్ జన్మదినోత్సవాలు

విజయవాడ, జూన్ 4

నెల్లూరు ప్రకాశ్ భవన్ సర్వోదయ హాలులోను, గుంటూరు బ్రాడీపేటలోను శ్రీ వినాయక దామోదర్ సావర్కార్ 75 వ జన్మదినోత్సవాలు జరిగాయి.

ఎన్నికైన రెండేళ్లకు ప్రమాణ స్వీకారం

బుర్కపట్నం, జూన్ 3

అనంతపురంజిల్లా బుర్కపట్నం మేజర్ పంచాయితీ ఎన్నికలు జరిగి సుమారు రెండేళ్ళు అయింది. ఎన్నికైన సభ్యులతో ఈ నెల 2 వ తేదీన ప్రమాణ స్వీకారం చేయించారు.

ఇక శ్రీ సభ్యురాలి ఎన్నిక, అధ్యక్షుని ఎన్నిక జరగవలసి వున్నాయి. దీనికి ఎన్నేళ్లు పడుతుందోనని ప్రజలు అనుకొంటున్నారు.

రైతు మహాసభ జమా ఖర్చులు

వైరా, జూన్ 4

ఆంధ్రప్రదేశ్ ప్రథమమహాసభను జయప్రదంగా జరపడానికై ఆహ్వాన సంఘానికి అడిగినంతనే తమ శక్తికొలది రాజకీయ విభేదాలు లేకుండా విరాళాలిచ్చి తోడ్పడిన దాతలందరకు, స్థానికంగా పార్టీ విభేదాలు లేకుండా మహాసభ కార్యక్రమం జయప్రదమగుటకు అన్ని విధాల తోడ్పడిన వైరా పౌరులకు అదే విధంగా జిల్లాలో యితరవిధాల తోడ్పడిన రైతులకు ఆహ్వానసంఘం వారు కృతజ్ఞతాభివందనము లర్పిస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రథమ రైతు మహాసభ వైరాలో మే నెల 23, 24, 25 తేదీలలో జరిపిన సంవర్ధనులో వసూలు చేసిన విరాళముల మొత్తము మహాసభకుగాను అయిన ఖర్చులు క్రింది ఇవ్వబడ్డాయి.

ఆదాయం: ఖమ్మం తాలూకా విరాళాలు రు. 750, మధిర తాలూకా విరాళాలు రు. 2016-12-0; ప్రతినిధుల రుసుమునుండి రు. 600; మిగిలిన వస్తువుల అమ్మకంబాపతు రు. 183-2-0 మొత్తం జమలు రు. 3549-14-0.

వ్యయం: పందిళ్ళకాతా రు 267-14-0, ప్రయాణ ఖర్చులు రు 285-3-9, సాదరు రు 225-6-0, సీటిసప్లయి రు 69-11-0, వంట రు 549-2-9, బియ్యం రు 698-0-0, స్టేషనరీ రు 88-2-0, లైటింగు రు 101-11-6, అలంకరణ రు171-9-9, వైద్యానికి ప్రదర్శనాలు రు 391-5-0, ప్రింటింగు రు 177-1-6, తపాలా ఖర్చులు రు 34-0-0, చాపలు రు 40-11-0, మైకు రు 154-5-0, సామాన్లు రు 79-7-6, వలంటీర్లఖర్చులు రు 80-0-0, ప్రచారం రు 151-0-0 మొత్తం ఖర్చు రు 3509-10-9 లు.

నిల్వ రు 40-3-3 లు ఈ సొమ్ము జిల్లా రైతు సంఘానికి అప్పగించబడింది.

సోంపేట తాలూకాలో నీటికరవు

సోంపేట, జూన్ 4

సోంపేట తాలూకా డెవలప్‌మెంటు కార్యనిర్వాహకవర్గంవారు శ్రీ గన్ని పద్మనాభరావుగారి అధ్యక్షతను సోంపేటలో సమావేశమై సోంపేట తాలూకాలో నీటికరవుబాధ నివారించడానికి తగు ప్రయత్నాలు చేయాలని, గ్రామానికి నూతనంగా ఒక బావి త్రవ్వించాలని, తక్షణం గంజిసత్రాలు పెట్టించి పేదలను పోషించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

సరసన్నపేట గ్రంథాలయ కార్యకర్తల సమావేశం

కొండ్రంగి, జూన్ 2

శ్రీకాకుళంజిల్లా సరసన్నపేట తాలూకా గ్రంథాలయ కార్యకర్తల సమావేశం నిన్న సరసన్నపేటలో జరిగింది. శ్రీ ఉప్పాడ సత్యనారాయణగారు అధ్యక్షత వహించారు. ఈ దిగువవారితో తాలూకా గ్రంథాలయసంఘం ఏర్పాటు చేయబడింది.

అధ్యక్షులు శ్రీ మావుడూరి వెంకట రమణమూర్తి, ఉపాధ్యక్షులు శ్రీ జి. అప్పలనాయుడు, కార్యదర్శి శ్రీ ఉప్పాడ సత్యనారాయణ, సహాయ కార్యదర్శి శ్రీ తెలికి చర్ల బసన్నాథరావు, మరో 7 గురు సభ్యులు.

త్వరలో ఏర్పడబోయే ఆంధ్రప్రదేశ్ కౌన్సిలుకు గ్రంథాలయాల తరఫున శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారినీ, మరిద్దరినీ నామినేట్ చేయవలసిందిగా గవర్నరును కోరుతూ తీర్మానించారు.

తాలూకా సంఘ కార్యాలయం కరణంజలో ఏర్పాటు చేయాలని, తాలూకాలోని అన్ని గ్రంథాలయాలు రు. 5/-లుతక్కువకాకుండా 31 వ ఆంధ్రదేశ గ్రంథాలయ సభల నిర్వహణకు విరాళం ఇవ్వాలని కోరుతూ తీర్మానించారు.

తుని తాలూకా ఎస్. జి. వో. ల సంఘ స్థాపకులు శ్రీ ఎం. ఎ. ఖాన్ గారు (సబ్‌రిజిస్ట్రారు) అవనిగడ్డకు బదిలీ అయిన సందర్భంలో శ్రీ జట్ల వీరభద్రరావుగారి అధ్యక్షతను వీడ్కోలుసభ, టేనీటివిందు జరిగాయి.

* * *

గూడూరు-రేపిగుంట సెక్షన్‌లో 'పిగిలెం' జేబును 'నిడిగట్లు'గా మార్చకూడదని మే 31వ తేదీన 500 మంది ప్రదర్శనం చేశారు.

కొత్తపలసలో హరిజన దినోత్సవం

కొత్తవలస, జూన్ 1

కొత్తవలసలో మే 30 వ తేదీన స్థానిక పంచాయితీ బోర్డువారి ఆధ్వర్యాన హరిజన దినోత్సవం జరిగింది. పలువురు అధికార, అనధికారులు ఉత్సవానికి హాజరైనారు.

రామ మందిరంవద్ద విజయనగరం సబ్‌కలెక్టరు శ్రీ ఎమ్. ఎ. హమీద్ గారి అధ్యక్షతను సభ ఏర్పాటు చేయబడింది.

విజయనగరం ఆనరరీ మేజిస్ట్రేటు శ్రీ ఏ. ఏ. ఆర్. మూర్తిగారు సభను ప్రారంభించారు. హరిజనులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేస్తున్న సదుపాయాలను, హరిజనోద్ధరణకై చేస్తున్న కృషిని వివరించారు. అస్పృశ్యతా నిర్మూలన కోసం చేసినచట్టంఅమలు జరిపించడానికి, చురుకుగా హరిజనోద్ధరణ జరగడానికి ప్రత్యేకించి కొందరు హరిజన ప్రచారకులను తగు వేతనాలపై నియమించడం చాలా ముఖ్యమన్నారు. అస్పృశ్యతా నిర్మూలన చట్టాన్ని అతిక్రమించే నేరస్థులను పట్టి శిక్షించి తగు చర్య కైకొనడానికి ప్రత్యేక ఉద్యోగులను నియమించాలని కూడ ప్రభుత్వానికి సూచించారు.

సభకు చుట్టుపట్ల గ్రామాలనుండీ చాలామంది ప్రజలు హాజరైనారు. సభకు హాజరై పాల్గొన్న అధికార, అనధికార సభ్యులకు, పంచాయితీ బోర్డు అధ్యక్షుడు శ్రీ రామునాయుడి గారి యింట అల్పాహారవిందు చేయబడినది.

తహశీల్దారు మున్నగు అధికార్లు, అనధికార్లు హరిజనవాడను పరిశీలించారు. గ్రామ హరిజనులు తాము సరియైన నివేశనస్థలములు లేక పడుచున్న బాధలు యిక్కట్లను వివరిస్తూ తమ నివాసాలకు గాను సరియైన ఇండ్ల స్థలాలు గ్రామంలో త్వరలో కేటాయింప జేయాలని కోరుతూ కలెక్టరు, తహశీల్దారుగార్లకు వినతి పత్రం సమర్పించారు.

విజయనగరం జిల్లా ఏర్పరచాలని విజ్ఞప్తి

విజయనగరం, జూన్ 1

ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ సంజీవ రెడ్డిగారు యెంటాడ రాజకీయ మహాసభకు వెళ్లుతూ విజయనగరంలో ఆగారు. ఈ సందర్భంలో జిల్లా కాంగ్రెసుపార్టీ ఆఫీసులో పార్లమెంటుసభ్యుల శాసనసభ్యుల సమావేశం ఏర్పాటు చేయబడింది. వచ్చే కౌన్సిల్ ఎన్నికలను గురించి మాట్లాడారు.

మునిసిపల్ కౌన్సిల్ సభ్యుల సమావేశం వుదయం ఏర్పాటు చేయబడింది. పురపాలక సంఘం అధ్యక్షులు శ్రీ అప్పన్నదొరగారు, విజయనగరంకేంద్రంగా విజయనగరం జిల్లాను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రిని కోరారు.

రాష్ట్ర ఐ. ఎల్. టి. డి. వర్కర్సు యూనియన్ మహాసభ

జూన్ 28, 29, 30 తేదీలు త్రోవగుంటలో ఏర్పాటు

విజయవాడ, జూన్ 6

ఆంధ్రరాష్ట్ర ఐ. యల్. టి. డి. కంపెనీ వర్కర్సు యూనియన్ వార్షిక మహాసభ జూన్ 28, 29, 30 తేదీలలో గుంటూరు జిల్లా త్రోవగుంటలో ఏర్పాటు చేయబడింది.

ఈ సందర్భంలో ఆటల పోటీలు, వైజ్ఞానిక కార్యక్రమాలు సినిమా ప్రదర్శనాలు వుంటాయి.

నండూరులో క్రీడోత్సవాలు

నండూరు, జూన్ 2

నండూరు హిందూ హయ్యర్ ఎలిమెంటరీ పాఠశాలలో మే 16 నుండి 21 వరకు క్రీడోత్సవాలు జరిగాయి. శ్రీ భాగవతుల గోపాలకృష్ణమూర్తిగారు జెండా ఎగురవేశారు. ఆటలు, తక్లీమీద దారంతీయడం, పత్రిత్వం, చేతిపనుల పోటీలలో గెలుపొందిన బాలబాలికలకు పాఠశాల మేనేజరు బహుమతులు పంచిపెట్టారు. విద్యాభివృద్ధిలో బాలబాలికలకు బహుమతులు ఇచ్చారు. అల్పాహారవిందుతో ఉత్సవాలు ముగిశాయి.

వెల్లూరుజిల్లా కోవూరు తాలూకా బిడవలూరు పోస్టాఫీసులో రెండు నెలలు నుండి పోస్టుబాక్సు లేదు. ప్రజలకు చాలా ఇబ్బందిగా వుంది.

కృష్ణాసిమెంటుకంపెనీ కార్మికుల సభ

గుంటూరు, జూన్ 2

గుంటూరుజిల్లా సిమెంటు కార్మికులు మే 29 వ తేదీ శ్రీ ఆకుల శివరామకృష్ణయ్యగారి అధ్యక్షతను సమావేశమై ఇటీవల భారతప్రభుత్వం నియమించిన సిమెంటు వేజ్‌బోర్డులో అఖిలభారత సిమెంటు వర్కర్సు ఫెడరేషనుకు ప్రాతినిధ్యం ఇవ్వనందుకు తీవ్రనిరసన తెలిపారు. ప్రభుత్వం మరల పరిశీలించి అఖిలభారత సిమెంటువర్కర్సు ఫెడరేషన్‌కు వేజ్‌బోర్డులో ప్రాతినిధ్యం ఇవ్వాలని కోరుతూ తీర్మానించారు.

తాటికోన ప్రాంతీయ వ్యవసాయ కూలీ సభ

అమలాపురం, జూన్ 2

అమలాపురం తాలూకా తాటికోనలో శ్రీ వుమ్మిడి వెంకటస్వామిగారి అధ్యక్షతను ప్రాంతీయ వ్యవసాయకూలీల సమావేశం జరిగింది. రాష్ట్రీయ వ్యవసాయ కూలీ సంఘ నాయకులు శ్రీ కాసేటి మోహన్‌రావుగారు సంఘనిర్మాణంగురించి, రాష్ట్ర సంఘం చేసిన తీర్మానాలను గురించి వివరించారు.

తదుపరి శ్రీవుమ్మిడి వెంకటస్వామిగారు అధ్యక్షులుగా శ్రీ గోసంగి పల్లయ్యగారు కార్యదర్శిగా 7 గురితో ఒక కమిటీని ఎన్నుకొన్నారు.

శ్రీ గంగరాజు మృతికి సంతాపం

విజయనగరం, జూన్ 1

విజయనగరం పురపాలకసంఘ సభ్యులు మే 27 వ తేదీ పురపాలక సంఘం అధ్యక్షులు శ్రీ అప్పన్న దొరగారి అధ్యక్షతను సమావేశమై ఉపాధ్యక్షుడుగా వుంటున్న శ్రీ మాచేపల్లి గంగరాజుగారి మరణానికి సంతాపం ప్రకటిస్తూ తీర్మానించారు. రెండు నిముషాలు మౌనం వహించారు. తరువాత సమావేశం వాయిదా వేయబడింది.

శ్రీ గాదిరాజు సుబ్బరాజు మృతి

భీమవరం, జూన్ 4

భీమవరం తాలూకా కోలమూరు వాస్తవ్యులు, కమ్యూనిస్టుపార్టీ సభ్యులు అయిన శ్రీ గాదిరాజు సుబ్బరాజుగారు నిన్నటి రోజు మశూచివల్ల మరణించారు.

వీరు 1946 నుండి పార్టీ సభ్యులు, భార్య సుందరమ్మగారు కూడా పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేవారు. నిర్భంధం వచ్చినప్పుడు పార్టీ వ్యతిరేకులు పార్టీపై దాడి సాగించినప్పుడు అనేక సందర్భాలలో పరీక్షలకిగురియై కాకలుదీరి పార్టీమన్ననలు పొందిన కుటుంబం వీరిది.

పెదకాపవరంలో ఈ సంవత్సరం జిల్లాపార్టీ మహాసభ సందర్భంలో కూడా ఉత్సాహంగా ఎంతో సేవ చేశారు. ఆయన స్వార్థ త్యాగానికి, సేవానిరతికి అనుగుణ్యంగానే గ్రామంలో మశూచి వలన చనిపోయిన వ్యక్తి శవాన్ని అంటడానికి వెరచి ఎవరూ దరికి చేరని సమయంలో సాహసంగా చేతులతో తుళ్ళిపోయిన శవాన్ని తొలగించారు. తత్ఫలితంగా మశూచికి గురియై ప్రాణాలర్పించారు.

పెదముత్తేవి విజ్ఞాన పరిషత్తు

పెదముత్తేవి, జూన్ 3

పెదముత్తేవిగ్రామంలో ఏర్పాటు చేయబడిన విజ్ఞాన పరిషత్తు సమావేశాలు యీ నెల 1, 2 తేదీలలో జరిగాయి. పరిషత్తు నియమావళి రూపొందించి ఆమోదించారు. శ్రీ పీతారామయతీంద్రులువారు గౌరవ అధ్యక్షులుగారు, శ్రీ ముత్తేవి శ్రీరంగాచార్యులు కార్యనిర్వహణ అధ్యక్షులుగాను, శ్రీ రామ్ జీ - వి. యస్. ఆర్. కె. మూర్తి గారలు కార్యదర్శులుగాను ఎన్నికైనారు.

సోడాబుడ్డి పగిలి ఒక వ్యక్తి మరణం

మంగళగిరి,

తూర్పుపాకిస్తాన్ పట్ల కేంద్రప్రభుత్వ ఉదాసీనత

పత్రికాగోష్ఠిలో రహ్మాన్‌ఖాన్ తీవ్రవిమర్శ

కరాచీ, జూన్ 5

పాకిస్తాన్ కేంద్ర ప్రభుత్వం తూర్పు పాకిస్తాన్‌పట్ల సవతి తల్లి వైఖరిని ప్రదర్శిస్తోందని తూర్పు పాకిస్తాన్ ముఖ్యమంత్రి అతావుర్ రహ్మాన్‌ఖాన్ నేడొక పత్రికా గోష్ఠిలో పాకిస్తాన్ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు.

కేంద్రప్రభుత్వం కనపరుస్తున్న ఈ ఉదాసీనతే నేడు తూర్పు పాకిస్తాన్ ఆర్థిక క్లిష్టపరిస్థితికి ప్రధాన కారణమని రహ్మాన్‌ఖాన్ అన్నారు. ఈసమస్యపై రాష్ట్రప్రజలతో కోర్కెకు కేంద్రం యిచ్చే జవాబుపైనే తాను పదవిని విరమణ చేసేదీ లేనిదీ ఆలోచిస్తానని కూడా ఆయన ఉద్రేకంతో చెప్పారు.

రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై కేంద్ర ప్రభుత్వ అధికారులతో తాను ఇంతవరకూ జరిపిన సంభాషణలు ఏమాత్రం సంతృప్తికరంగా లేవన్నారు.

తూర్పు పాకిస్తాన్ రాష్ట్రానికి శుద్ధికి వలసిన గ్రాంట్ల విషయమై కేంద్ర ప్రభుత్వంతో చర్చించేందుకుగాను రహ్మాన్‌ఖాన్ గత మూడు రోజులుగా కరాచీలోనే వున్నారు. తూర్పు పాకిస్తాన్ ఆర్థికమంత్రి మనోరంజన్‌దాస్ ఈ సంభాషణల్లో కొనసాగిస్తారు.

రహ్మాన్ ఖాన్ పత్రికలవారికి అందజేసిన మూడు పేజీల మాటలుగల ప్రకటనలోను, యింతవరకు తూర్పు పాకిస్తాన్‌కు కేంద్రం తలపెట్టిన "అన్యాయాన్ని" గూర్చి ఏకరువు పెట్టారు.

'భిక్షాటనకు రాలేదు'

కేంద్రప్రభుత్వంమీద దాడిగా తన ప్రకటనను గూర్చి తలంచవద్దని అయన పత్రికల వారికి చెప్పారు. ఆ ప్రకటన కేవలం వాస్తవ విషయాలను గూర్చిన ప్రకటనే నని అన్నారు. తాను కరాచీకి వచ్చింది భిక్షాటనకొరకు కాదని, తూర్పు పాకిస్తాన్ న్యాయమైన కోర్కెల్ని ప్రతిబింబించడానికే వచ్చానని రహ్మాన్‌ఖాన్ అన్నారు.

భారతదేశ ఈశాన్య సరిహద్దులోని నాగాజాతి కార్యకలాపాల్లో పాకిస్తాన్‌కి ఎట్టి ఆసక్తిలేదని విలేఖరులు అడిగినప్రశ్నకు సమాధానంగా రహ్మాన్‌ఖాన్ చెప్పారు.

గత సంవత్సరం కొంతమంది నాగాజాతి తిరుగుబాటుదార్లు పాకిస్తాన్ సహాయాన్ని అర్థించారని, ఈ విషయంలో పాకిస్తాన్ అధికారులే నాగులను ప్రోత్సహించి వుంటారని తన నమ్మకమని మొన్న పత్రికాగోష్ఠిలో శ్రీ నెహ్రూ చేసిన ప్రసంగ పాఠాన్ని ఒక విలేఖరి రహ్మాన్‌ఖాన్‌కు గుర్తు చేశారు. అందుకు సమాధానంగా "అది నాకు తెలియదు. వాస్తవానికి నాగా తిరుగుబాటుదార్లలో మా కెట్టి ఆసక్తిలేదు" అని రహ్మాన్‌ఖాన్ అన్నారు.

కనబడుటలేదు

పేరు: పార్వతమ్మ. వయస్సు 11 సం॥ ఎరుపు. నోసటన, బుర్ర మీద, గిడ్డంపైన పచ్చబొట్లు మూడు వలవు. ఎడమప్రక్క గుండెకద్ద కాల్చిన మచ్చగలదు. 15 రోజుల క్రిందు రైలుమీద బందరువరకుపోయి తిరిగి వెనుకకు వచ్చి ఎక్కడో నక్కిపోయినట్లు తెలుస్తున్నది. పై గుర్తులు గల అమ్మాయి జాడ తెలిసిన తిగిన బహుమతి యివ్వగలను.

కట్టి తిమ్మయ్య,
కీలక లైన్, నెహ్రూ నగర్ - గుంటూరు.

డబ్ల్యు. టి. బి. కాలేజి,

తిరువరూరు.

ఈ కాలేజికి చెందిన కాంటీను మరియు హాస్టల్సులో పని చేయుటకు కంటి మనుష్యులు కావలెను. దక్షిణ భారతములో సార్వజనీనమైన పదార్థము లన్నిటి తయారీ దరఖాస్తుదారులకు తెలిసియుండవలెను. ఆంధ్ర భాషా పరిజ్ఞానమునకు ప్రాముఖ్యమీయబడును. వయస్సు, అనుభవము, విద్యార్హతలు, కావలసిన జీతం పేర్కొనుచూ దరఖాస్తులు 1958 జూన్ 15 తేదీలోగా ప్రిన్సిపాల్ గారికి అందునట్లు పంపవలెను. దరఖాస్తుదారులు ఇంటర్వ్యూకు రప్పించుటకు సిద్ధపడి వుండవలెను.

ప్రిన్సిపాల్.

ఎగువసభ ఎన్నికలు

కాంగ్రెసు పార్టీ అభ్యర్థులు

హైదరాబాద్, జూన్ 5

శాసనసభనుండి లెజిస్లేటివ్ కౌన్సిల్‌కు ఎన్నుకోబడే స్థానాలకుగాను తెలంగాణా ప్రాంతంనుండి ఈ క్రింది వారిని ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ తన అభ్యర్థులుగా నిర్ణయించినట్లు నమ్మకంగా తెలియవస్తోంది.

1. శ్రీ మాచనపల్లి రామకృష్ణారావు, 2. వి. నరసింగరావు (ఇద్రిస్ మజీద్ మంత్రి), శ్రీమతి హైదరాబాదు పున్నమ్మ, శ్రీ కె. వి. ప్రతాపరెడ్డి, శ్రీ యమ నారాయణరెడ్డి, శ్రీ భోజరెడ్డి, శ్రీ జగన్నాథం.

ఇంతకుముందు ప్రధాన శాఖా మంత్రి శ్రీ వి. బి. రాజును లెజిస్లేటివ్ కౌన్సిల్‌కు అధ్యక్షుడిగా నిలబడతారని, కౌన్సిల్‌లో కాంగ్రెసు పార్టీకి నాయకుడుగా ఆయనే వుంటారనిభావించబడింది. (శ్రీ వి. బి. రాజు శాసన సభ్యత్వం ప్రస్తుతం తగ్గాలోవుంది. ఎన్నికల ట్రిబ్యునల్ ఆయన సభ్యత్వాన్ని రద్దు చేయవచ్చునని సంకేతం వుంది. అందువలన కౌన్సిల్‌కు నిలబడాలని ఆయన ఉద్దేశపడ్డారట.) కాని నిన్న సాయంత్రం జరిగిన ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ సమావేశంలో వి. బి. రాజు అభ్యర్థిత్వానికి శ్రీ జె. వి. నరసింగరావుగారు అభ్యంతరం చెప్పారని తెలుస్తోంది. తానే అభ్యర్థిగా వుంటానని, కౌన్సిల్‌లో పార్టీ నాయకుడుగా కూడా తానే ఉండాలని ఆయన పట్టుబట్టినట్లు తెలుస్తోంది. దీనిపై వారి రెండువుయలో ఒకరి పేరుమాత్రమే సూచించాలని, అభిప్రాయ భేదాలను పరిష్కరించుకొనడానికి 24 గంటల వ్యవధి యిచ్చారని తెలుస్తోంది. చివరకు జె. వి. నరసింగరావునే నిర్ణయించినట్లూ, ఆయనను కౌన్సిల్లో కాంగ్రెసుపార్టీ నాయకుడుగా ఎన్నుకోవాలని ఉద్దేశించినట్లు నమ్మకంగా తెలుస్తోంది.

ఆంధ్ర ప్రాంతంనుండి నిలబెట్టే అభ్యర్థుల పేర్లను యింకా నిర్ణయించలేదు. (వి. వి)

ఆల్జీరియాకు సహాయం చేయండి

శ్రీమతి రామేశ్వరి నెహ్రూ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూన్ 5

ఆల్జీరియా స్వాతంత్ర్య పోరాటం కోసం ఉదారంగా విరాళాలు యివ్వవలసిందిగా భారతీయులకు విజ్ఞప్తి చేస్తూ "ఆల్జీరియా సహాయ కమిటీ" అధ్యక్షురాలు శ్రీమతి రామేశ్వరి నెహ్రూ నేడొక ప్రకటన చేశారు. ఇప్పటివరకూ దాదాపు మూడువేల రూపాయలు విరాళం కమిటీకి చేరిందని ఆమె తెలిపారు.

వల్లభాయ్ స్మారకం

ఎర్నాకుళం, జూన్ 5

వల్లభాయ్ పటేల్ మహాకవి స్మారక చిహ్నానికి 5 లక్షలు ఖర్చుగాగల ఒక పథకాన్ని స్మారక సమితి కార్యవర్గంవారు తయారు చేశారు.

మలయాళ కళలు, సాహిత్యాభివృద్ధికి ఒక సంస్థను నెలకొల్పుతారు. ఇదే శ్రీ వల్లభాయ్ స్మారకచిహ్నం. ఆ సంస్థ భవనంలో మహాకవి నిలువెత్తు విగ్రహం వుంటుంది.

ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య యుద్ధం తప్పనట్లే వున్నదని పాక్ మాజీ ప్రధాని చౌదరి మహమ్మదీ అన్నారు.

పంజాబు ముఖ్యమంత్రిపై కాంగ్రెసుపార్టీ విశ్వాసప్రకటన

అనుకూలంగా 102, ప్రతికూలంగా 54 వోట్లు

చండీఘర్, జూన్ 5

పంజాబు ముఖ్యమంత్రి సర్దార్ ప్రతాప్ సింగ్ కైరాన్ నేడు కాంగ్రెసు శాసనసభా పార్టీలోని మెజారిటీ సభ్యుల విశ్వాసాన్ని పొందగలిగారు.

సర్దార్ కైరాన్‌పై ఇటీవల వచ్చిన ఆరోపణలదృష్ట్యా ఆయన తిరిగి పార్టీ విశ్వాసాన్ని పొందవలసి వుంటుందని కాంగ్రెసు అధిష్టాన వర్గం ఆదేశించింది.

కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీసన్నారాణ అధ్యక్షతన పంజాబు కాంగ్రెసు శాసనసభాపార్టీ సమావేశం నేడు జరిగింది. సమావేశానికి 156 గురు సభ్యులు హాజరయ్యారు. మొత్తం పార్టీ సభ్యత్వం 160.

రహస్యబ్యాలెట్ ద్వారా వోటింగ్ జరిగింది. సర్దార్ ప్రతాప్‌సింగ్ కైరాన్‌కు అనుకూలంగా 102 వోట్లు, ప్రతికూలంగా 54 వోట్లు వచ్చాయి. ఈవిధంగా సర్దార్ కైరాన్‌పై విశ్వాసతీర్మానం 48 వోట్ల మెజారిటీతో గెలవబడింది.

ఎన్నికకుముందు ఇరుపక్షాలవారు తీవ్రమైన ప్రచారం చేసుకొన్నారు. కైరాన్‌కు వ్యతిరేకంగా మంత్రివర్గంలోని సీనియర్ సభ్యులైన డాక్టర్ గోపీచంద్ భార్గవా, గియానీ కిర్పాల్‌సింగ్ గాట్లు పని చేశారు.

ఓటింగ్‌లో పాల్గొనని నలుగురులోనూ ఒకరు పంజాబు శాసనసభా స్పీకర్. మరొకరు పంజాబు లెజిస్లేటివ్ కౌన్సిల్ అధ్యక్షులు. తతిమ్మా యిద్దరూ ప్రస్తుతం బ్రిటన్‌లో వున్నందున వోటింగ్‌లో పాల్గొనలేకపోయారు. ముఖ్యమంత్రి మామకు చెందిన మరొక యిద్దరు వోటింగ్‌లో పాల్గొనేందుకు ప్రత్యేకంగా విమానంలో విదేశాలనుండి వచ్చారు.

ట్యునీషియా సమస్యపై భద్రతాసమితి చర్చ

జూన్ 18కి వాయిదా

బిరాసు, (న్యూయార్క్) జూన్ 4

ఫ్రెంచి - ట్యునీషియా ప్రభుత్వాలమధ్య సమగ్ర చర్చలు జరుపుకునేందుకు పిలుగా ఫ్రెంచి - ట్యునీషియా వివాద సమస్యపై భద్రతా సమితి చర్చ 15 రోజులపాటు వాయిదా వేయాలని ఫ్రాన్స్ నేడొక్క ప్రతిపాదన చేసింది.

ఇటీవల ప్రధాని డి గోల్ కి ట్యునీషియా అధ్యక్షుడు బోర్గిబాకు మధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాల్లో కొన్నింటిని ఫ్రెంచి ప్రతినిధి జార్జి పీకాట్ భద్రతా సమితిలో ఉటంకించారు.

ఫ్రాన్సులో ప్రస్తుతం ఒకనూతన ప్రభుత్వం ఏర్పడింది కాబట్టి, ఫ్రాన్స్ - ట్యునీషియాల మధ్య అపరిష్కృతంగావున్న సమస్యల్ని పరిష్కరించడానికి కొన్ని చర్యలను తీసుకుంటామని తాను కోరుతున్నట్లు జనరల్ డి గోల్ తన లేఖలో చెప్పారు. పరిస్థితిని మరింత విషమింపజేసే చర్యలకు తాము వ్యతిరేకిననికూడ ఆయన స్పష్టంచేశారని ఫ్రెంచి ప్రతినిధి అన్నారు.

స్నేహసంబంధాలు ప్రాతిపదికగా ఫ్రెంచి - ట్యునీషియా వివాదాన్ని పరిష్కరించడంలో ఫ్రాన్స్ చిత్తశుద్ధిని గూర్చి శంకించాల్సిన అవసరం లేదనికూడా ఆయన చెప్పారు.

ట్యునీషియా భూభాగంపై ఫ్రెంచిసేనలుండడం తమ దేశ ఆధిపత్యానికి విరుద్ధమని, ప్రభుత్వాన్ని, ప్రజల్ని ఎప్పుడూ రెచ్చగొట్టేందుకు ఆ చర్య ఉపకరిస్తుందని సమితి సమావేశంలో మాట్లాడుతూ ట్యునీషియా ప్రతినిధి అన్నారు.

ట్యునీషియా సార్వభౌమాధికారాన్ని, స్వాతంత్ర్యప్రతిపత్తిని గౌరవాధికారాలను కాపాడుకోవడంలో మా శక్తివంచన లేకుండా ఎదుర్కొంటామని ట్యునీషియా న్యాయశాఖ కార్యదర్శి అబ్దుల్ మెస్త్రీ అన్నారు.

ఆత్మరక్షణకు తాము పాల్పడే ప్రతి చర్య చట్టబద్ధమేనని ఆయన చెప్పారు.

కేంద్రమంత్రి డాక్టర్ కేస్కర్ గురువారంనాడు మద్రాసునుండి కొచ్చిరాజాల్ బయలుదేరి వెళ్ళారు.

నెహ్రూ సామ్రాజ్యవాది యట!

పాక్ మాజీప్రధాని ఆరోపణ

లాహోర్, జూన్ 4

పాకిస్తాన్‌పైకి దాడికి సిద్ధంగా వుండమని భారత ప్రధాని నెహ్రూ 1950 లో భారత సైనికాధికారులకి ఉత్తర్వు లిచ్చారని పాకిస్తాన్ మాజీ ప్రధాని ఛౌదరీ మహమ్మదాలీ నేడొక పత్రికాగోష్ఠిలో మాట్లాడుతూ ఆరోపించారు.

భారతదేశానికి సైనికాధికారులు అంతగా లేదని సైనికాధికారులు నెహ్రూకి తెలిపినప్పటికీ ఈ ఉత్తర్వు ఉపసంహరించబడిందని మహమ్మదాలీ అన్నారు.

శ్రీ నెహ్రూ తెలివితక్కువ మనస్తత్వంతో విహరిస్తున్నాడని, ఆయనకి సామ్రాజ్యాన్ని విస్తరింపజేసుకోవాలనే వాంఛ వుందని, భారత మహాసామ్రాజ్యాన్ని నిర్మించడానికి విక్టోరియా యుగ సామ్రాజ్యవాద విధానాలను అనుసరిస్తున్నాడని మహమ్మదాలీ ఆరోపించారు.

వడదెబ్బకు బెంగాల్‌లో 24 గురు మరణం

కలకత్తా, జూన్ 5

పశ్చిమ బెంగాల్‌లో గత రెండు వారాల్లో సుమారు 24 మంది వడదెబ్బకు గురై చనిపోయారు.

పల్లెప్రాంతాల్లో నీటి కొరతతో ప్రజలు ఇబ్బందిపడుతున్నారని కూడా ప్రభుత్వ ప్రతినిధి ఒకరు తెలిపారు.

సారథి స్టూడియో ప్రారంభోత్సవం

హైదరాబాద్, జూన్ 6

హైదరాబాదులో నేడు సారథి స్టూడియోకు వేదమంత్రాలతో సాంప్రదాయక పూజలతో ప్రారంభోత్సవం జరిగింది. స్టూడియో అధినేత శ్రీ రామకృష్ణ ప్రసాద్‌గారు పూజలు చేశారు. ఆ సందర్భంలో స్టూడియో అభివృద్ధిని కోరుతూ రచించిన శ్లోకాన్ని రికార్డుచేశారు.

ప్రస్తుతం ఆంధ్రదేశంలో వున్న స్టూడియో ఇదొక్కటే. సారథివారి సంగీత దర్శకుడు శ్రీ వేణుదర్శకత్వం క్రింద, సౌండింజనీరు శ్రీ రాజు శ్లోకాన్ని రికార్డుచేశారు. దీన్నంతనీ దర్శకుడు శ్రీతాపీచాణక్య పర్యవేక్షించారు. ఆంధ్రశాసనసభాపతి శ్రీకాళేశ్వరరావుగారు, పట్టాభి సీతారామయ్యగారు, శాసన సభ కార్యదర్శి శ్రీ జి. వి. చౌదరి, నవయుగ ఫిలింస్ తరఫున శ్రీ కాట్రగడ్డ నరసయ్య, నాగార్జున ఫిలింస్ తరఫున శ్రీ ఎస్. వి. నరసయ్య మున్నగు ప్రముఖులు ఈ ప్రారంభోత్సవానికి వచ్చారు.

పదకొండు గంటలకు నవశక్తి ఫిలింస్‌వారి చిత్రం షూటింగుకు ఆర్థికమంత్రి బ్రహ్మానందరెడ్డిగారు ప్రారంభోత్సవం చేశారు. మంత్రికి స్టూడియో అధినేత శ్రీ రామకృష్ణ ప్రసాద్, నవశక్తి ఫిలింస్ తరఫున శ్రీ గంగాధరరావు, రామినీడు గార్లు స్వాగతం ఇచ్చారు. ఈ చిత్రంలో కుమారి యమున, గుమ్మడి వగైరాలు నటిస్తున్నారు.

మధ్యాహ్నం అతిథులందరికీ స్టూడియో అధినేత విందు చేశారు. (వి. వి.)

అమెరికా అణుశక్తి కమిషన్ అధ్యక్షుని రాజీనామా

వాషింగ్టన్, జూన్ 5

అమెరికా ప్రభుత్వ అణుశక్తి కమిషన్ అధ్యక్షుడు లూయిస్ట్రాస్ తన పదవికి నేడు రాజీనామా ఇచ్చారు. ఈనెల 30 వ తేదీ నుండి ఆయన ఆ పదవి నుండి తొలగి పోతారు.

తృతీయ పంచవర్ష ప్రణాళికకు కావలసిన సాంకేతిక నిపుణుల పట్టికను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తయారు చేస్తున్నాయి.

నెహ్రూ

(1 వ పేజీ తరువాయి)

పున్నా పరిణతం వుండదు.

మనిషిమీద పెట్టుబడి పెట్టాలని ఒకసారి ఒక ప్రముఖ ఆర్థికవేత్త చెప్పాడు. దాన్ని గురించి నేను చాలా ఆలోచిస్తూ వుంటాను. పరిశ్రమల్లో, వ్యవసాయంలో పెట్టుబడి పెట్టడం చాలా ముఖ్యమే. కాని మనిషిమీద పెట్టుబడి పెట్టడం అంతకన్నా ముఖ్యం.

ఒక మహిళా విలేఖరి: అయిదవ పంచవర్ష ప్రణాళిక తర్వాత మనిషి గుణం పెరుగుతూ వుంటుందా?

శ్రీ నెహ్రూ: తప్పకుండా. అప్పటికీ కాకుపడకపోతే మన పనంతా వ్యర్థమయిందన్నమాట.

బాగా పెంపొందిన పెట్టుబడిదారీ దేశాల్లోనూ, కమ్యూనిస్టు దేశాల్లోనూ ఆర్థిక వ్యవహారాలను గురించి ఆలోచనలన్నీ ఒకానొక పరిధిలోంచి ఉత్పన్నమయ్యాయి. కోట్లరోజులూ బ్రహ్మాండంగా పెరుగుతున్న జనాభాతో ఆర్థికంగా వెనుకబడిన భారతదేశంలాంటి వాటికి ఆ ఆలోచనలు వర్తించవు. వెనుకబడిన దేశాల సమస్యలను గురించి ఇప్పుడిప్పుడే అంతా మెల్లగా ఆలోచనలు ప్రారంభించారు.

అందుకని మన ఆలోచనను మనమే కొనసాగించాలి. కాగా ఇంగ్లాండు, ఫ్రాన్స్, న్యూయార్క్, మాస్కో, పెకింగ్ ఆలోచనలవల్ల మనం లాభం పొందవచ్చును.

ఈ నాడు శ్రేయోరాజ్యం ఆదర్శప్రాయమైనదని పెట్టుబడిదారీ దేశాలు, కమ్యూనిస్టు దేశాలుకూడా అమోదించాయి. కాని అమెరికా, జర్మనీ, బ్రిటన్లకు అట్టి శ్రేయోరాజ్య స్థాపనకు 150 - 200 సంవత్సరాల కాలం పట్టింది. కనుక ఆదేశాల బలం నించిన మార్గాన్ని భారతదేశం అవలంబించజాలదు.

అలాగే కొన్ని కమ్యూనిస్టుదేశాలు నడిచినట్లు కూడా మనం నడవజాలం. భారతదేశం కొన్ని పాత సంప్రదాయాలకు నిలయమై వుంది. ముఖ్యంగా గాంధీ కొన్ని ఒరవడులు పెట్టారు. పారిశ్రామికంగా పెంపొందిన సమాజాన్ని సృష్టించడం భారతదేశాభిమతం. అదే సమయంలో అధికారాన్ని సాధ్యమైనంతవరకు వికేంద్రీకరించాలనేది దానిలక్ష్యం. పద్ధ విభేదాలు ఆనాటి కానాడు తగ్గిపోయి ఒక వాటికి సమాలంగా అంతరించాలి.

కాని ఈ దశ ఇంకా చాలా దూరానవుంది. కాని ఎదుర్కొనవలసిన సమస్యలిది. వాటి నెదుర్కొనాలంటే వ్యవస్థలోనే మార్పులు రావాలి.

ప్రశ్న: ఇప్పటి ప్రధాన సమస్య అతివాద మితవాద పక్షాల వైరుధ్యాలు కావనీ, సంప్రదాయాలకు శాస్త్రవిజ్ఞానానికీగల విభేదాలేనని అంగీకరిస్తారా?

శ్రీ నెహ్రూ: ఆ సమస్య స్థూలంగా మాత్రమే వుంది. కాని సంప్రదాయాలు కావాలనేవారు కూడా తమకు విజ్ఞానశాస్త్రాలను వ్యతిరేకిస్తారని నేనను కోను.

అదీకాక సంప్రదాయం అంటే మీ వుద్దేశ్యం ఏమిటి?

విలేఖరి: ఇటీవల వినోబాభావే కుటుంబ నియంత్రణను వ్యతిరేకిస్తూ ఒక ప్రకటన చేశారు.

శ్రీ నెహ్రూ: దానికీ సంప్రదాయానికీ సంబంధంలేదు. మన ప్రాచీన మహర్షులు కుటుంబ నియంత్రణను గురించి చర్చించినట్లు నేను వినలేదు. కాగా వారు మూర్ఖులు కొడుకుల్ని కనమని దీవిస్తూ వుండేవారు ఆ రోజుల్లో జనాభా తక్కువ. సంతానాభివృద్ధి అవసరం. ఇప్పటి పరిస్థితివేరు. బహుశా వినోబా ప్రకృతి ధర్మంలో దోషం వస్తుందని చెప్పివుంటారు, అంతే.

ఏ దేశంలో ఎలాంటి వ్యవస్థవున్నా కొనకు లెక్కకు వచ్చేది అక్కడి ప్రబల శ్రమశీలం ఒక్కటే. జర్మనీ, సోవియట్ యూనియన్, జపాను దేశాలు గత యుద్ధంలో నాశనమయ్యాయి. అయినా చాలా త్వరగా అభివృద్ధిపొందాయి. పెట్టుబడిదారీ విధానం కమ్యూనిజం సమస్య అక్కడలేదు.

విలేఖరి: ఈ అన్ని దేశాలలోనూ నియంతృత్వ పాలన వుండేది.

నెహ్రూ: ఈ నాటి జర్మనీ హిట్లరు నిర్మించిన జర్మనీయే అన్న విషయాన్ని మీ వంగీకరించండి. జర్మనీ ఒక వందసంవత్సరాలుగా రూపాంతరుతూ నేటిస్థితికి వచ్చింది.

విలేఖరి: కాని అక్కడి ప్రతివాడూ కిమ్మనకుండా అధికారుల మాట వింటాడు.

శ్రీ నెహ్రూ: కిమ్మనకుండా పనులదాల్చడం. కాని క్రమశిక్షణగల వ్యక్తికి విదేయత ఎలా చూపాలో తెలుసును.

నెపోలియన్ కాలంనుండీ యూరపులో నిర్బంధ సైనిక సర్వీసు కరణలు నేడు దానివల్ల ప్రజల్లో క్రమశిక్షణ ఏర్పడింది.

విలేఖరి: యూరపు విజ్ఞానులు మానవుడు విజ్ఞానికి కేంద్రం అన్నారు. భారతీయ విజ్ఞానులు మనిషిని నరేశానికి దగ్గరలో వుంచారు.

శ్రీ నెహ్రూ: ఇది చాలా చిత్రమైన వాదం. భారతీయ వ్యవహారం మీకు బాగా తెలియదని నేనను కొంటున్నాను. భారతదేశంలో వ్యక్తి ఒకవిధంగా దేవునంతటివాడు.

విలేఖరి: అందుకనే అతడు మనిషి కాడు.

శ్రీ నెహ్రూ: ఈ విషయమై ఇంకా ఎక్కువ చదవ వలసిందని నా సలహా. మన తత్వశాస్త్రం చాలా గొప్పది. కాని దాన్ని ఆచరణలో మాత్రం మనం పెట్టడంలేదు. దాన్ని ఆచరణలో పెడితే మనకి హరిజనులు వగైరాలుండేవారే కాదు.

లెబనాన్‌పై భద్రతా సమితి చర్చ తిరిగి వాయిదా

న్యూయార్క్, జూన్ 6

లెబనాన్ ఆంతరంగిక విషయాల్లో బయ్య అరబ్బు రిపబ్లికు జోక్యం కలిగించుకుంటున్నదని లెబనాన్ ప్రభుత్వం తెచ్చిన ఫిర్యాదును గురించి చర్చించడానికి భద్రతా సమితి అర్ధరాత్రిపూట సమావేశమయింది.

ఈ చర్చను 24 గంటలు వాయిదా వేయవలసిందిగా లెబనాన్ ప్రభుత్వం కోరిందని సమితి అధ్యక్షుడు ఆరంభంలోనే తెలిపాడు. దాని మీదట చర్చను రేపు సాయంత్రానికి వాయిదా వేశారు.

ఉయ్యాల తొట్టిలో ప్రశాంతము

ఎల్లప్పుడు ఒక సీసా బర్గాయిన్స్ గ్రైప్ మిక్చర్ సిద్ధంగా వుంచుకోండి. వాయువు, నొప్పి, కడుపు నంట, అమ్మోదిస్తత నగైరాలనుండి ఆది వెంటనే తమం కలుగజేయును. అది నిరపాయమైనది. అమోఘంగా గుణమిచ్చును.

బర్గాయిన్స్
గ్రైప్ మిక్చర్

ఇండియాలో తయారుచేసినవారు:
బర్గాయిన్ బర్‌బిడ్జెస్ అండ్ కో (ఇండియా)
25, దలాల్ వీధి, బొంబాయి—1.

డిస్ట్రిబ్యూటర్లు:
యస్. చిమన్‌లాల్ & కో
బ్రిస్టెన్ వీధి - బొంబాయి. 2

ఫేన్‌లను గురించి వివరములు



చీనా చిత్రిత దంతపు విసనకర్రలు... చీనాదేశంలో దనిక, చీద, ప్రతీస్థితి యందలి స్త్రీ పురుషులచేత చాలావిసి నా వాడబడుచున్నవి. ఈ విసనికర్రల పిడులమీద రెండు వైపులా జిలుగైన నగిషీలు చెక్కబడి యున్నవి.

చౌకబారువి శ్రేష్ఠమైనవికాజాలవు.



Kassels
కాసెల్స్ ఎిర్‌మాస్టర్
అరు వాతన నమూనా-పనిచేయుటలో శ్రేష్ఠమైనది.
మేనేజింగ్ ఎజెంట్స్ (ఇండియా) లిమిటెడ్.
పి. ఒ. డాక్సు నం. 168, న్యూఢిల్లీ.
ఫ్యాక్టరీలు: హానా, ఢిల్లీ.

పోర్ట్ సెల్లింగ్ ఏజెంట్లు: రేడియో లాంప్ వర్క్స్ లిమిటెడ్, బొంబాయి • కలకత్తా • ఢిల్లీ • మద్రాసు • కాన్పూర్ • ఇండోర్

మద్రాస్ బ్రాంచి: 330 తంబుచెట్టి వీధి.

ఈ సీజన్‌కు మంచి బహుమతి

ఉషా ఫ్యాన్ 12" టేబుల్ ఫాన్ / వి. సి. మాత్రం



* తక్కువ కరెంటు ఖర్చు
* తక్కువ ఖర్చులోనే రక్షణ నిచ్చు క్లోజ్‌డ్ చేయబడిన పాన్.
* ఎర్త్‌లీజు డ్యూటీతో కలిపి రు. 55/-- లు మాత్రమే.
* నేల్పుటాక్సు, యితర లోకల్ పన్నులు అదనం.

దగ్గరనున్న డీలరుపట్ల వెంటనే కొనండి

ఇతి చయాను చేసినవారు:
ది జే ఇంజనీరింగ్ వర్క్స్ లి॥ కలకత్తా
సోల్ సెల్లింగ్ ఏజెంట్లు:
ఏజెంట్సు & డిస్ట్రిబ్యూటర్స్ ప్రైవేట్ లి॥ కలకత్తా
మద్రాస్ ఆఫీస్: 120 అప్పనయిన్ వీధి.
గ్రామ్స్: "USHAKO" ఫోన్: 2278

అణ్వస్త్ర పరీక్షల నిషేధంపై చర్చల్లో చైనా ప్రాతినిధ్యం

అమెరికా వైఖరి

వాషింగ్టన్, జూన్ 5

అణ్వస్త్ర పరీక్షల నిలుపుదలను గురించిన పాంకేతిక చర్చలలో పాల్గొనే అర్హతగల నిపుణులు చైనాలో ఉన్నారని తన ప్రభుత్వం అనుకోవడంలేదంటూ అమెరికా విదేశాంగశాఖ ప్రతినిధి లింకన్ వైట్ నేడు పత్రికా విలేఖరులతో అన్నారు.

ఈ పాంకేతిక చర్చలలో చైనా కూడా పాల్గొనేందుకు సమ్మతించడానికి అమెరికా ప్రభుత్వం ఇప్పుడు సిద్ధంగా ఉన్నదని అమెరికా పత్రికలు కొన్ని ప్రచురించాయి. దీనిని గురించి అడిగిన ప్రశ్నకు లింకన్ వైట్ నైతికంగా జవాబు చెప్పారు. సోమవారంనాడు డల్లెస్ ఇదేమాట అన్నారన్న విషయాన్ని కూడా లింకన్ వైట్ ధృవపరచేశారు.

కేంద్రమంత్రి డాక్టర్ కేస్కర్ గురువారంనాడు మద్రాసునుండి కొచ్చిరాజాల్ బయలుదేరి వెళ్ళారు.

సంపాదకవర్గం: మోటూరు హనుమంతరావు (అధ్యక్షుడు); కాట్రగడ్డ రాజగోపాలరావు, ఏటుకూరి బలరామమూర్తి - ఎడిటర్, ప్రింటర్, & పబ్లిషర్: విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరఫున కాట్రగడ్డ రాజగోపాలరావు, స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్సు, విజయవాడ - 2.